RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :196 | గురువారం నవంబర్ 12, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



టెక్నాలజీ ఎంత పెరిగినా

బ్లూ కాలర్ జాబ్‌లకు ముప్పులేదు: సీఎం రేవంత్

- ఏఐతో వైట్ కాలర్ ఉద్యోగాలకు ముప్పు.
- బ్లూ కాలర్ ఉద్యోగాలకు ఎలాంటి ప్రమాదం లేదు.
- యువతలో నైపుణ్యాలు పెంచేందుకు ఏటీసీల ఏర్పాటు.
- స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేపడుతున్నాం.
- మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు.
- సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం.



తమ ప్రభుత్వం మైనార్టీలకు అన్ని రకాలుగా అండగా ఉంటోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుఱ్ష్ట్ర =వసిసిఎ) అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు. సేవాలాల్ బంజారా భవన్‌లో జాతీయ విద్య, మైనార్టీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

2లో

ప్రభుత్వంపై విమర్శలు..

ఎమ్మెల్యేలతో విజయ్ ఎమర్జెన్సీ మీటింగ్



2లో

దావోస్ తరహాలో విధాన చర్చలకు వేదికగా 'భారత్ సమిట్ 2.0': భట్టి విక్రమార్క



2లో

హైదరాబాద్‌లో ఈ నెల 12 నుంచి 14 వరకు సమిట్.
దాదాపు 70 దేశాల ప్రతినిధుల హాజరు.
దావోస్ తరహాలో అంతర్జాతీయ విధాన చర్చలు.
ప్రజాస్వామ్యం, అహింస, అలీన విధానాలకు ప్రాధాన్యం.
రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చలు.
ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాలే లక్ష్యం.

ఇరిగేషన్ భూముల్లో

సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేయండి

సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష.

- ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, నిర్వహణపై చర్చ.
- జలహారతి కార్పొరేషన్ ద్వారా పర్యవేక్షణ.
- వాటర్ రెగ్యులేటరీ కమిషన్‌పై అధ్యయనం చేయాలని సూచన.
- 36 ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని ఆదేశం.



2లో

అమరావతి: ఇరిగేషన్ శాఖ భూముల్లో సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలపై బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు, నిర్వహణపై చర్చించారు. ఎత్తిపోతల ప్రాజెక్టులను జలహారతి కార్పొరేషన్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. వాటర్ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొచ్చే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించుకొన్న 36 ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తి

ప్రపంచంతో పోటీపడేలా

తెలంగాణ విద్యావ్యవస్థ: భట్టి విక్రమార్క

- ప్రపంచ అగ్రదేశాలతో పోటీపడటమే లక్ష్యం.
- విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.
- కాజీపేటలో రూ.10 కోట్లతో పబ్లిక్ స్కూల్‌కు శంకుస్థాపన.
- నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్.



2లో

కాజీపేట టౌన్: ప్రపంచంలోని పది అగ్రదేశాలతో తెలంగాణ పోటీపడేలా చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

కుట్రలు చేసే విదేశీ శక్తులన్నీ ప్రోగ్రెసివ్ అలయెన్స్ పేరుతో ఒక్కటయ్యాయి: రాంచందర్‌రావు

- కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారత్ సమిట్‌పై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు.



2లో

జగన్ వ్యాఖ్యలు.. దివాలాకోరుతనానికి నిదర్శనం: పురందేశ్వరి



2లో

సోనియాగాంధీ ఆత్మకథ ఆధారంగా

సినిమా తీస్తా



2లో

జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రదాడి



జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రదాడి కలకలం రేపింది. కుల్గాం జిల్లాలోని సీఆర్పీఎఫ్ క్యాంప్‌పై బుధవారం ఉగ్రవాదులు దాడి చేశారు. ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు.. భద్రతా సిబ్బందిపై కాల్పులు జరిపారు. దీంతో సీఆర్పీఎఫ్ జవాన్లు ఎదురుకాల్పులు జరపగా.. ఉగ్రవాదులు అక్కడి నుంచి పరారయ్యారు.

ఈ ఘటనలో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. క్విక్ రియాక్షన్ టీమ్‌తో కలిసి క్యాంప్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ చేపట్టాయి. నిందితులను పాకిస్థానీ ముఠాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానిస్తున్నారు.

సర్పంచ్ ఎన్నికల్లోను విజయపరంపర కొనసాగించాలి:



2లో

- రెండు వారాల్లో జరగనున్న సర్పంచి ఎన్నికల్లోను విజయపరంపరను కూటమి మద్దతుదారులు కొనసాగించాలని హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 12, 2026

సంపాదకీయం

చర్చించే సంస్కృతిని కాలరాసింది ఎవరు?

రెండు దశాబ్దాల నాటి మాట. 2007 డిసెంబర్‌లో ఒక రోజు ఢిల్లీ విమానాశ్రయంలోని లాంజ్‌లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ కూర్చుని ఉండగా, అదే లాంజ్‌లో ఉన్న రాహుల్‌గాంధీ ఆయనను చూడగానే వచ్చి నమస్కరించారు. 'ఆడ్వాణీజీ, మిమ్మల్ని కలుసుకోవడం నాకు సంతోషంగా ఉన్నది. మిమ్మల్ని పరిచయం చేసుకుని మాట్లాడే అవకాశం నాకు లభించలేదు' అన్నారు. రాహుల్ తనను తాను అలా పరిచయం చేసుకోగానే ఆడ్వాణీ మనసు ఉప్పొంగిపోయింది. రాహుల్ చూపించిన సహజమైన మర్యాద, తన వయసుకు ఇచ్చిన గౌరవం ఆడ్వాణీకి రాహుల్ తండ్రి రాజీవ్‌గాంధీని గుర్తుచేసుకునేలా చేశాయి. ప్రధానమంత్రి అయిన తర్వాత రాజీవ్‌గాంధీ కూడా తొలి సమావేశంలో ఆడ్వాణీని ఇదే విధంగా పలకరించారు.

'ఆడ్వాణీజీ, ప్రస్తుత జాతీయ రాజకీయాలపై మీరేమనుకుంటున్నారు?' అని ఆయనను రాహుల్ ప్రశ్నించారు. 'రాహుల్‌జీ, ప్రధాన స్రవంతిలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రాబల్యం తగ్గిపోతోంది. ప్రాంతీయ పార్టీలు విస్తరిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది' అని ఆడ్వాణీ అన్నారు. 'ఇంతకీ మీరేమనుకుంటున్నారు?' అని రాహుల్‌ను ఆడ్వాణీ అడిగారు. 'నాకు కూడా అదే అనిపిస్తోంది ఆడ్వాణీజీ' అని రాహుల్ చెప్పారు. 'ఈ పరిస్థితి మారిపోవాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకదానికొకటి శత్రువులుగా కాక రాజకీయ ప్రత్యర్థులుగా మాత్రమే భావించాలి. ఇందుకోసం ముఖ్యమైన జాతీయ అంశాలపై రెండు పార్టీల నాయకులు పరస్పరం మాట్లాడుకుంటూనే ఉండాలి' అని ఆడ్వాణీ సూచించారు, రాహుల్ తలపంకించారు. ఈ సంభాషణను ఆడ్వాణీయే తన ఆత్మకథలో పూసగుచ్చినట్లు వివరించారు.

పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయిల మధ్య కూడా ఇలాంటి సంబంధాలు ఉండేవి. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు కశ్మీర్ అంశంపై మాట్లాడేందుకు వాజపేయిని భారత ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌కు పంపించిన విషయం అందరికీ తెలిసిందే. 1988లో వాజపేయికి కిడ్నీ జబ్బు వచ్చినప్పుడు, ఆయనకు చికిత్స చేయించుకునే స్తోమత లేదని తెలిసిన అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ, ఆయనను యూఎన్ సమావేశాలకు భారత ప్రతినిధిగా న్యూయార్క్‌కు పంపించి ప్రభుత్వ ఖర్చులతో ఆయనకు అక్కడ చికిత్స జరిగేలా చూశారు.

రెండు రోజుల క్రితం తన శత వసంతంలోకి ప్రవేశించిన లాల్‌కృష్ణ ఆడ్వాణీ రాజకీయాల్లో ఇలాంటి వాతావరణం పట్ల గౌరవం ఉన్న అరుదైన నేతల్లో ఒకరు. కేవలం 14 సంవత్సరాల వయసులో ఆరెస్సెస్‌లో చేరిన ఆడ్వాణీ, దేశ విభజన సమయంలో కట్టుబట్టలతో పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చారు. ఆరెస్సెస్‌పై నిషేధం అమల్లో ఉన్నకాలంలో అజ్ఞాత జీవితం గడిపారు. తొలుత జనసంఘ్, ఆ తరువాత బీజేపీని బలోపేతం చేయడంలో వాజపేయితో కలసికట్టుగా ఆడ్వాణీ కృషి చేశారు. 1984లో ఇందిర మరణానంతర ఎన్నికల్లో రెండే స్థానాలు గెలుచుకున్న బీజేపీకి రాజీవ్‌గాంధీ నిర్ణయాలు ఎంతో కొంత ఊపిరి పోశాయనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ లౌకికవాదం విషయంలో అనుసరించిన ద్వంద్వ వైఖరుల మూలంగానే అయోధ్య ఉద్యమానికి ఊపు లభించింది. మతం పట్ల ప్రజలకు ఉన్న మమేకతను ఒక సానుకూల దిశలో మళ్లించినట్లయితే దాన్ని జాతీయ పునర్నిర్మాణం కోసం అద్భుతమైన శక్తిగా తీర్చిదిద్దవచ్చునని ఆడ్వాణీ భావించారు. అయితే అలా జరిగిందా అన్నది వేరే విషయం. గుజరాత్ అల్లర్ల సమయంలో నరేంద్ర మోదీకి పూర్తిగా అండగా ఉండడం ఆడ్వాణీ జీవిత చరిత్రలో చెరిపివేయలేని ఘట్టాలు. వాజపేయి హయాంలో ఏకాభిప్రాయ సాధన కోసం వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి నికార్సయిన ప్రజాస్వామ్యవాదిగా ఆడ్వాణీ వ్యవహరించారు. నరేంద్ర మోదీకి ఎంతగా మద్దతునిచ్చినా, గుజరాత్ అల్లర్ల సమయంలో సీపీఐఎం నేత సోమనాథ్ ఛటర్జీ ఇచ్చిన సమాచారం మేరకు మోదీకి ఫోన్ చేసి కొందరు ముస్లింల ప్రాణాలు కాపాడిన నేత ఆడ్వాణీ అని చెప్పక తప్పదు. జైన్ హవాలా కేసులో తనపై ఆరోపణలు రాగా నిర్దోషిగా తేలనంతవరకూ పార్లమెంట్‌కు పోటీచేయనని ఆడ్వాణీ ప్రకటించారు. ఆయనపై వ్యక్తిగత అవినీతి ఆరోపణలు కానీ, ఏ వ్యాపారవేత్తకో అనుచితంగా మేలు చేశారన్న విమర్శలు కానీ రాలేదు.

బీజేపీ పునరుత్థానం చెందేందుకు తాను ప్రధాన కారకుడైనప్పటికీ 1995లో ముంబైలో జరిగిన బీజేపీ ప్లీనరీ సదస్సులో అటల్‌బిహారీ వాజపేయిని తమ ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం (అగ్లీబారీ-- అటల్ బిహారీ)... ఆడ్వాణీ తన సీనియర్లను గౌరవించేవారనడానికి నిదర్శనం. ఆడ్వాణీ ప్రకటనను విని నిర్ఘాంతపోయిన వాజపేయి 'లేదు, ఆడ్వాణీయే మా ప్రధానమంత్రి' అని మైకులో చెప్పారు. ఆడ్వాణీ అందుకు తిరిగి జవాబిస్తూ 'లేదు, ప్రకటన ఇప్పటికే జరిగిపోయింది (ఘోషణా హో చుకీ హై)' అని స్పష్టం చేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజపేయి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వాజపేయి, ఆడ్వాణీ సంయుక్తంగా విలేఖర్ల సమావేశాల్లో పాల్గొన్న సందర్భాలు, ఎన్డీఏ నిర్ణయాలను మీడియాకు ఆడ్వాణీ వివరించిన సందర్భాలు లేకపోలేదు. వారెప్పుడూ మీడియాకు ముఖం చాటేయలేదు.

రాజకీయ ఎత్తుగడలు, సైద్ధాంతిక విశ్వాసాలు ఎలా ఉన్నా పార్టీలోనూ, బయటా మర్యాదల్ని, పరస్పర గౌరవాల్ని పాటించే నేతలకు ప్రతీకగా ఆడ్వాణీ నిలిచారనడంలో సందేహం లేదు. 'నా దేశం, నా జీవితం' పేరిట తాను రాసిన జీవిత చరిత్రను సోనియాగాంధీకి బహూకరించేందుకు 2008లో ఆడ్వాణీ స్వయంగా తన భార్యతో కలిసి జనపథ్‌లోని సోనియా నివాసానికి వెళ్లారు. ఇరువురూ కాఫీ తాగుతూ రాజకీయాల గురించి మాట్లాడుకున్నారు. తనకు, రాజీవ్‌గాంధీకి స్విస్ బ్యాంక్‌లో ఖాతాలు ఉన్నట్లు బీజేపీ ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్ నివేదిక విడుదల చేసినప్పుడు ఆ నివేదికకు ఆధారాలు లేవంటూ ఆడ్వాణీకి నేరుగా లేఖ రాశారు. ఆడ్వాణీ అందుకు జవాబిస్తూ, సోనియాకు మనస్తాపం కలిగించినందుకు విచారం వ్యక్తం చేశారు. ఎనిమీ ప్రాపర్టీ బిల్లును ఆమోదించే విషయంలో సోనియాగాంధీని కలుసుకునేందుకు తనకు అభ్యంతరం లేదని ఆయన తన సొంత పార్టీ నేతలకు చెప్పారు. అమెరికాతో అణు ఒప్పందంపై తీవ్ర వాగ్వివాదాలు జరుగుతున్న సమయంలో ఒక రోజు సోనియా లోక్‌సభ కారిడార్‌లో ఆడ్వాణీని కలుసుకున్నారు. ఆడ్వాణీ బొంగురు గొంతుతో పలకరించేసరికి 'సభలో గట్టిగా అరుస్తూ మాట్లాడినందుకు మీ గొంతు దెబ్బతిన్నదా ఏమిటి?' అని సోనియా పరామర్శించారు. దేశ రాజకీయాల్లో నేతల మధ్య ఇలాంటి సుహృద్భావ వాతావరణం చూసి చాలా కాలమయింది. ఆడ్వాణీ, ప్రమోద్ మహాజన్, సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ, వెంకయ్యనాయుడు వంటి వారు కాంగ్రెస్ నేతలతో చర్చలకు ద్వారాలు మూసుకుపోకుండా జాగ్రత్తపడేవారు. అయితే ఇప్పుడు ఆ వాతావరణం కనపడడం లేదు. గత కొంతకాలంగా రాజకీయ నాయకులు పరస్పరం దూషించుకునేందుకు, ఎలాంటి భాషనైనా వాడేందుకు వెనుకాడడం లేదు. విదేశీ శక్తులతో రాహుల్‌గాంధీ కుమ్మక్కై కుట్ర చేస్తున్నారని, ఆయన ఒక దిమాగీ నక్సల్ అని ఇటీవల ప్రధాని మోదీ విమర్శించారు. 'కావాలంటే చర్చకు రండి. మీరే విదేశీ శక్తులతో ఎలా కుమ్మక్కయ్యారో నిరూపిస్తా' అని రాహుల్ సవాలు విసిరారు. ఆ తర్వాత కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య దూషణలు తీవ్రతరమయ్యాయి. వీధుల్లో నేతల మధ్య వాతావరణం ఎంత కలుషితమైందంటే, పార్లమెంట్ సమావేశాలు సమీపిస్తున్నాయంటే చాలు... వారు కొట్టుకుంటారా అన్న భయం కలుగుతోంది. ఉభయ సభల్లో గందరగోళం మధ్య బిల్లులను ఆమోదించడం మినహా ఏ అంశంపైనా చర్చలు జరిగిన దాఖలాలు లేవు. పార్లమెంట్ సజావుగా జరగాలన్న అభిప్రాయం ఇరు పక్షాలకూ ఉన్నట్లు లేదు.

జగన్ వ్యాఖ్యలు.. దివాలాకోరుతనానికి నిదర్శనం: పురందేశ్వరి

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం: స్థానిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కున్నారంటూ ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ చేసిన ఆరోపణలు ఆయన దివాలాకోరుతనానికి నిదర్శనమని భాజపా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. దౌర్జన్యం, అరాచకాలు కాదని.. అభివృద్ధి చేస్తేనే ఆశీర్వదిస్తామని ప్రజలు నిరూపించారన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా (దీప్) ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈక్రమంలో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భాజపా సాధించిన విజయం చిన్నపాటిది కాదన్నారు. క్షేత్రస్థాయిలో భాజపాకు ఉన్న బలానికి ఈ ఫలితాలు నిదర్శనమని చెప్పారు.

రాబోయే రోజుల్లో ఏపీలో భాజపా మరింత బలపడి ప్రజల మద్దతు కూడగడుతుందని పురందేశ్వరి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందని, పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ భాజపాను ఆదరించాలని కోరారు. కూటమిలో క్షేత్రస్థాయిలో కొంత సమన్వయం లోపం ఉందని.. అది సహజమేనని అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు ఉన్నా సమన్వయ లోపం కారణంగా కొన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఓటమిపాలయ్యారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో అలా జరగకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పారు.

సోనియాగాంధీ ఆత్మకథ ఆధారంగా సినిమా తీస్తా

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రాసిన పుస్తకం ఆధారంగా సినిమా తీస్తానని తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. "సోనియాగాంధీ ఆత్మకథ (బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్)ను తెలుగు భాషలో సినిమాగా తీస్తాం. పార్టీ నాయకులు డబ్బులు రెడీ చేసుకోవాలి. ప్రజలకు సోనియా జీవిత చరిత్రని సినిమా ద్వారా చూపించాలి. ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా, రాహుల్, ప్రియాంకలకు తల్లిగా ఆమె జీవితాన్ని సినిమాలో చూపిస్తా. ఆమెది విజయవంతమైన రాజకీయ జీవితం. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా సినిమా షూటింగ్ ప్రారంభిస్తా. ఈ సినిమాకి సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ప్రొడ్యూసర్లు. సినిమా కోసం ఓ కమిటీ వేసి.. ప్రక్రియ ప్రారంభిస్తా. దేశంలో సోనియాగాంధీకి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. సముద్రం ఎంత లోతో.. అంతటి రాజకీయ వ్యవస్థతో కూడింది కాంగ్రెస్ పార్టీ. సోనియాగాంధీకి ప్రధాని కుర్చీపై వ్యామోహం లేదు. భర్త చనిపోయాక ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా.. పీవీని ప్రధాని చేశారు. యూపీఏ ప్రభుత్వం వచ్చాక సోనియాని ప్రధానిగా ఉండాలని అందరూ కోరినా.. ఆమె మాత్రం మన్మోహన్ సింగ్‌ని ప్రధానిగా చేశారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా వదులుకున్నారు.. అది ఓ చరిత్ర. రాహుల్ గాంధీ ప్రధాని కావాలనేది సోనియా కోరిక" అని జగ్గారెడ్డి తెలిపారు.

సర్పంచ్ ఎన్నికల్లోను విజయపరంపర కొనసాగించాలి:

మొదటిపేజీ తరువాయి

నక్కపల్లి: రెండు వారాల్లో జరగనున్న సర్పంచి ఎన్నికల్లోను విజయపరంపరను కూటమి మద్దతుదారులు కొనసాగించాలని హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రాదేశిక ఎన్నికల్లో విజయం సాధించిన పాయకరావుపేట నియోజకవర్గ ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులను నక్కపల్లిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా సత్కరించారు. అనంతరం వీరందరికి దగ్గరుండి భోజనం వడ్డించి వారితో పాటు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కోటవట్ల మండలాన్ని కైవసం తీసుకోవడం ప్రజా మద్దతుకు అద్దం పడుతుందన్నారు. 4 మండలాల్లో మండల పరిషత్ స్థానాలను అదేవిధంగా జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. జిల్లాలో సైతం కూటమి తన హవా చూపిందని 24 మండలాల్లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను గెలుపొందామని పేర్కొన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని కూటమి ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు.

కుట్రలు చేసే విదేశీ శక్తులన్నీ ప్రోగ్రెసివ్ అలయెన్స్ పేరుతో ఒక్కటయ్యాయి: రాంచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారత్ సమిట్‌పై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఇది అసలు భారత్ సమిట్ కాదని... యాంటీ



భారత్ సమిట్ అని ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి వ్యతిరేకంగా కుట్రలు చేసే విదేశీ శక్తులన్నీ ప్రోగ్రెసివ్ అలయెన్స్ పేరుతో ఒక్కటయ్యాయని విమర్శలు గుప్పించారు. ఈ కూటమిలో రాహుల్ గాంధీ కూడా సభ్యుడన్నారు. ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిల్లీలో సమావేశమయ్యారని... సోనియా గాంధీ కూడా వారితో భేటీ అయ్యారని తెలిపారు. ఈ సంస్థ వెనుక జార్జ్ సోరోస్ వంటి వ్యక్తులు ఉన్నారని ఆరోపించారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఈ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. స్పెయిన్, ఫ్రాన్స్, అల్బేనియా, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో కూడా ఈ కూటమి అలజడులకు కారణమైందని ఆరోపించారు. ఇప్పుడు అదే విదేశీ శక్తులు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారతదేశంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని దుయ్యబట్టారు. విఫలమైన రాహుల్ గాంధీని రాజకీయంగా మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ భారత్ సమిట్ నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. 100 దేశాల నుంచి వచ్చే ప్రతినిధుల ముందు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి స్థాయి నాయకుడిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రభుత్వం గ్లోబల్ సమిట్ నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులతో సమావేశాలు నిర్వహించడం సరికాదన్నారు.

టెక్నాలజీ ఎంత పెరిగినా బ్లూ కాలర్ జాబ్‌లకు ముప్పులేదు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

నెహ్రూ వేసిన పునాదుల వల్లే ఆ రెండు రంగాల్లో అభివృద్ధి

తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విద్య, నీటిపారుదలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ చెప్పారు. నాడు ఆయన వేసిన పునాదుల వల్లే ఆ రెండు రంగాల్లో వృద్ధి సాధించామన్నారు. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలతో పాటు ఐఐటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. "ప్రసిద్ధిగాంచిన వర్సిటీలు, ఐఐటీలను ఏర్పాటు చేసిందెవరో యువత గుర్తుచేసుకోవాలి. ఆనాడు పడిన పునాదుల వల్లే నేడు భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలకు సీఈవోలు అయ్యారు. ఇప్పుడు కంపెనీల అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు యువతలో పెరగాలి. స్కిల్స్ పెంచేందుకే ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం. మరిన్ని వసతులతో స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నాం. ఏఐ వల్ల వైట్ కాలర్ జాబ్ అవకాశాలు ప్రమాదంలో పడ్డాయి. టెక్నాలజీ ఎంత పెరిగినా బ్లూ కాలర్ జాబ్‌లకు ముప్పులేదు.

ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్‌కు మంత్రి పదవి

విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. మైనార్టీలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లపైనా భాజపా రాజకీయం చేస్తోంది. క్రికెట్‌లో రాణిస్తున్న సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. షబ్బీర్ అలీ, అజారుద్దీన్, ఫిరోజ్‌ఖాన్‌కు పార్టీ టికెట్లు ఇచ్చాం. వారికి విజయం దక్కనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చాం. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నాం. మూసీలో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తున్నాం. మూసీ సుందరీకరణ పూర్తయితే ఆ ప్రాంతంతో పాటు పాతబస్తీని చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తారు. మూసీ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో నైట్ ఎకానమీ పెరుగుతుంది"అని రేవంత్ అన్నారు.

ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ విద్యావ్యవస్థ: భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజవర్గం కాజీపేట విద్యానగర్‌లో రూ.10కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున సకల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాలలను రూ.400 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా సెమీరెసిడెన్షియల్ పాఠశాల (తెలంగాణ పబ్లిక్ స్కూల్)ను కాజీపేటలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆధునాతన బోధన పద్ధతులు, డిజిటల్ తరగతుల నిర్వహణ, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఇంటి నుంచి విద్యార్థిని తీసుకొచ్చి తిరిగి ఇంటి వద్ద దిగబెట్టే వరకు ప్రభుత్వం అన్నీ చూసుకుంటుందన్నారు. బోధన, బోధనేతర సిబ్బందికి వసతితో పాటు ప్రీప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యనభ్యసించేలా పబ్లిక్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్మన్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై విమర్శలు.. ఎమ్మెల్యేలతో విజయ్ ఎమర్జెన్సీ మీటింగ్

మొదటిపేజీ తరువాయి

టీవీకే (ఎఐఖ) ఎమ్మెల్యేలతో తమిళనాడు సీఎం విజయ్ అత్యవసరంగా సమావేశమయ్యారు . పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేల ప్రవర్తన సరిగ్గా లేకపోవడం, ప్రజలపై దాడులకు పాల్పడినట్లు వస్తున్న వార్తలు టీవీకే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. వాటిపై ప్రతిపక్షాలు, ప్రజల నుంచి విమర్శలు వస్తుండడంతో.. ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడానికి ఈ మీటింగ్ ఏర్పాటు చేశారు. పార్టీ ప్రతినిధులు, ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో వ్యవహరించాలని, తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రజల సమస్యలకు స్పందించాలని విజయ్ వారిని హెచ్చరించారు.

ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న దోపిడీలు, హత్యల గురించి డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విజయ్ నేతృత్వంలో తమిళనాడులో శాంతిభద్రతలు ఐసీయూలో ఉన్నాయని.. పరిపాలన కోమాలోకి వెళ్లిపోయిందని వ్యాఖ్యానించారు. 'ఒకే రోజు 17 హత్యలు జరిగాయి. ఒక టీవీకే ఎమ్మెల్యే మహిళా జిల్లా కలెక్టర్‌కు అసభ్యకరమైన సందేశాలు పంపారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వంలో నేరస్థులకు భయం లేదు, పోలీసులకు కూడా రక్షణ లేదు. టీవీకే ప్రజాప్రతినిధులపై ఎటువంటి నియంత్రణ లేదు. మొత్తానికి, ఈ 'పార్ట్-టైమ్' ముఖ్యమంత్రికి రాష్ట్రంపై ఎటువంటి బాధ్యత లేదు' అని దుయ్యబట్టారు.

అధికార పార్టీ నేతలే అక్రమాలకు పాల్పడుతున్నారు: దినకరన్

రాష్ట్ర ప్రభుత్వంపై ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ విమర్శలు గుప్పించారు. టీవీకేకు చెందిన వారే పాఠశాల విద్యార్థినులను లైంగికంగా వేధించడం వంటి దారుణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అయినప్పటికీ పార్టీ నాయకత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

దావోస్ తరహాలో విధాన చర్చలకు వేదికగా 'భారత్ సమిట్ 2.0': భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: ప్రపంచం ఎదుర్కొంటున్న నమన్యలకు పరిష్కార మార్గాలు చూపేందుకు 'భారత్ సమిట్ 2.0' వేదికగా నిలవనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ వేదికగా సమిట్ నిర్వహించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం సన్నద్ధతపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

దావోస్ తరహాలో ప్రపంచ విధాన చర్చలకు ఈ సమిట్ వేదికగా నిలుస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, అహింస, అలీన విధానం, మిశ్రమ ఆర్థిక విధానాలే ప్రపంచానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయని చెప్పారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై అంతర్జాతీయ చర్చలకు ఈ సమిట్ ఉపయోగపడుతుందని భట్టి అన్నారు. భారత్ సమిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆహ్వానిస్తే తప్పేంటని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. భాజపా నేతలు అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. సుమారు 70 దేశాల నుంచి ప్రతినిధులు దీనికి హాజరవుతారని నేతలు తెలిపారు. ఈనెల 12 నుంచి 14 వరకు ఈ సమిట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 12, 2026

విద్యుత్ లైన్ల తనిఖీ, నిర్వహణలో ప్రతి లైన్‌మన్ డ్రోన్ టెక్నాలజీని వినియోగించాలి --

ఎ+ఖ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్
డ్రోన్ పైలట్ శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 40 మంది సిబ్బందికి ధ్రువీకరణ పత్రాల ప్రదానం

హైదరాబాద్, నవంబర్ 11, జన తెలంగాణ



విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని, డ్రోన్ టెక్నాలజీని కేవలం ఇంజినీర్లకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి లైన్‌మన్‌తో సహా సిబ్బంది అందరూ వినియోగించుకునేలా ప్రోత్సహించాలని ఎ+ఖ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్ సూచించారు. డ్రోన్లు దెబ్బతింటాయనే భయంతో వాటి వినియోగానికి ఎవరూ వెనుకాడకూడదని, చివరి స్థాయి ఉద్యోగి వరకు డ్రోన్ల వినియోగానికి స్వేచ్ఛ, ప్రోత్సాహం కల్పించాలని ఆయన అన్నారు.

ఎ+ఖ్రాణజూ ఆధ్వర్యంలో అర్రిసోల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, గోగ్ సర్వీసెస్ సంస్థల సహకారంతో నిర్వహించిన మూడు రోజుల డ్రోన్ పైలట్ శిక్షణ కార్యక్రమం నవంబర్ 11న ముగిసింది. ఈ శిక్షణలో దాదాపు 50 మంది అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న సుమారు 40 మందికి సీఎండీ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

పైలట్ ప్రాజెక్టుగా 1,136 కిలోమీటర్ల విద్యుత్ లైన్ల డ్రోన్ సర్వే

డ్రోన్ టెక్నాలజీ వినియోగంలో భాగంగా అర్రిసోల్ టెక్నాలజీస్, గోగ్ సర్వీసెస్ సంస్థలు పైలట్ ప్రాజెక్టుగా ఎ+ఖ్రాణజూ పరిధిలో విద్యుత్ లైన్ల సర్వే, తనిఖీలను నిర్వహించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా 1,050 కిలోమీటర్ల 11 కేవీ విద్యుత్ లైన్లు, 86 కిలోమీటర్ల 33 కేవీ విద్యుత్ లైన్లను డ్రోన్ల ద్వారా సర్వే చేశారు. అదేవిధంగా 33,400 విద్యుత్ స్తంభాలు, 900 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను తనిఖీ చేశారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం, విద్యుత్ అంతరాయాలను తగ్గించడం, ముందస్తుగా సమస్యలను గుర్తించడం, నిర్వహణ పనులను సులభతరం చేయడం, సిబ్బంది భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఆధునిక డ్రోన్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలని ఎ+ఖ్రాణజూ చర్యలు చేపడుతోంది.

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, సాధారణంగా ఒక లైన్‌మన్ నిచ్చెన సహాయంతో విద్యుత్ లైన్లపై ఉన్న ఇన్సులేషన్‌ను తనిఖీ చేయడానికి ఎక్కువ సమయం పడుతుందని, ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం కూడా కష్టమవుతుందని పేర్కొన్నారు. డ్రోన్ల సహాయంతో ఇన్సులేషన్ పరిస్థితిని సులభంగా పరిశీలించడంతో పాటు, కేబుళ్లపై బలహీనమైన ప్రాంతాలు, సమస్యాత్మక పాయింట్లను గుర్తించవచ్చని తెలిపారు. సబ్‌స్టేషన్లను కూడా పైభాగం నుంచి ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించే అవకాశం ఉంటుందని వివరించారు.

ఫీడర్ అంతరాయం ఏర్పడినప్పుడు ఒకే చోట ఉండి, డ్రోన్ ద్వారా దాదాపు ఐదు కిలోమీటర్ల పరిధి వరకు లేదా కమ్యూనికేషన్ అందుబాటులో ఉన్న మేరకు విద్యుత్ లైన్లను పరిశీలించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎ+ఖ్రాణజూలో డ్రోన్ల వినియోగం ఒక సాధారణ విధానంగా మారాలని ఆకాంక్షించారు.

డ్రోన్ పైలట్లను మరింత ప్రోత్సహించేందుకు పోలీసు, పారాట్రూపర్ విభాగాల్లో ఉన్నట్లుగా ప్రత్యేక గుర్తింపు బ్యాడ్జీలను అందించే ఆలోచన ఉందని, వారు నిర్వహించే డ్రోన్ ఫ్లైట్ల సంఖ్య ఆధారంగా ప్రోత్సాహకాలు కల్పిస్తామని తెలిపారు. డ్రోన్లను సమర్థంగా వినియోగించే సిబ్బందికి ప్రత్యేక అవార్డులు అందించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించే ఆధునిక విద్యుత్ పంపిణీ సంస్థగా ఎ+ఖ్రాణజూ ఎదగాలని, ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అర్రిసోల్ టెక్నాలజీస్ సీఈఓ ఏ.ఆర్. చౌదరి, గోగ్ సర్వీసెస్ కో-ఫౌండర్ అండ్ సీఈఓ తులసీరామ్ వై. తమ సంస్థల తరఫున సహకరించి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మెట్రోజోన్ సీఈ కర్ణాకర్ బాబు, సీఈ (ఐపీసీ) పాండ్యా నాయక్, బంజారాహిల్స్ ఎస్ఈ సుచేంద్రనాథ్, స్కాడా ఎస్ఈ ఎం. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొన్న అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), అసిస్టెంట్ లైన్‌మెన్లు (ఏఎల్ఎంలు), ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా సంస్కరణలు

వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి విధానం...
బోధన సిబ్బంది ప్రయోజనాలకు భంగం కలగనివ్వం
విద్యా సంస్థల్లో మౌలిక వసతులకు పెద్దపీట
యూనివర్సిటీ బోధనా సిబ్బంది నియామకాల ప్రక్రియ వేగవంతం
విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 11 జన తెలంగాణ

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు నాణ్యమైన విద్యా బోధన ద్వారా, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. విద్యా శాఖపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఉన్న ప్రగతిని అధికారులు వివరించారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలని సీఎం ఆదేశించారు. 12వ తరగతి వరకు విద్యార్థులను భాషా, సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. 12 వ తరగతి తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని అందులోని నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలన్నారు.

పదో తరగతి తర్వాత సగటున 40 శాతం మంది విద్యార్థులు చదువు మానేస్తున్నారని, అందులో అత్యధికులు బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 12వ తరగతి వరకు కొనసాగింపు ఉన్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో డ్రాపౌట్స్ సంఖ్య చాలా స్వల్పంగా ఉంటోందన్నారు. దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విధానమే అమల్లో ఉందన్నారు. విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూనియర్ కళాశాలల్లోని లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ, రిటైర్‌మెంట్ బెనిఫిట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని సీఎం అన్నారు. ఆయా వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూళ్లను పూర్తి వసతులతో నిర్మించడానికి అవసరమైన కార్యాచరణ వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వాటి నిర్మాణాలకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని సీఎం తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్స్ స్కూళ్లలో మరుగుదొడ్లు నిర్మించాలని, వాటికి పూర్తి స్థాయిలో నీటి వసతి కల్పించాలని సీఎం ఆదేశించారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (ఎ×ఎ=ూ) నిర్మాణ పురోగతిపై సీఎం సమీక్షించారు. ఎ×ఎ=ూ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయా స్కూళ్లలో ల్యాండ్ స్కేపింగ్ ఏర్పాటు, ఇంటీరియర్, డిజిటల్ పరికరాలు, క్రీడా పరికరాలు, కిచెన్ సామగ్రి సేకరణకు సంబంధించి అత్యుత్తమ సంస్థలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదశలోనూ నాణ్యతలో రాజీపడొద్దని సూచించారు.

క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న స్కూళ్ల నిర్మాణ ప్రగతిపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఐటీఐలను ఏటీసీలుగా అప్డేట్ చేసిన తర్వాత విద్యార్థుల నమోదు పెరగడంతో పాటు వాటిలో శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగాలు లభించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాలిటెక్నిక్‌ల అప్‌డేట్‌కు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో శాఖపరమైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ఇతర ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ అభిలాష అభినవ్, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, టీజీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ గణపతి రెడ్డి తదితరులు

విద్యుత్ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించాలి:

ఎ+ఖ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్

హైదరాబాద్, నవంబర్ 11, జన తెలంగాణ



ల్రూ= వైఫల్యాల నివారణ, ణు=-- ఖీవవనవతీ మ్యాపింగ్, ూదీ స్విచ్‌ల ఏర్పాటు,
ఓవర్‌లోడింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ఎ+ఖ్రాణజూ పరిధిలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని సీఎండీ జితేష్ వి. పాటిల్, ×ూూ అధికారులను ఆదేశించారు.

బుధవారం హైదరాబాద్‌లోని సైబర్‌సిటీ సర్కిల్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఆపరేషన్ సర్కిళ్ల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి ణు=ను సంబంధిత ఫీడర్‌తో, వినియోగదారుల సర్వీసులను ణు= స్ట్రక్చర్‌తో అనుసంధానిస్తూ మ్యాపింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ూ= వైఫల్యాలకు గల కారణాలను విశ్లేషించి, డిసెంబర్ నెలాఖరులోగా నివారణ చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. జనవరి 1, 2027 నుంచి నిర్లక్ష్యం కారణంగా జరిగే వైఫల్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతుల భద్రత దృష్ట్యా ప్రతి గ్రామంలోని గృహ విద్యుత్ సరఫరా ణు= వద్ద ూదీ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని, ఈ పనులను డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని సూచించారు. ణు=ల రవాణాకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన పరిహారంలో జాప్యం ఉండకూడదన్నారు.

300 ఆంపియర్లకు పైగా లోడ్ ఉన్న 33 కేవీ ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, ఓవర్‌లోడ్ ఫీడర్ల బైఫర్కేషన్, బ్యాక్ ఫీడింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దీజూూ, కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు వంటి ఆధునిక సాంకేతిక పరిష్కారాలను పరిశీలించాలని సూచించారు.

ూ× ఆధారిత ఫిర్యాదుల గుర్తింపు, వాయిస్ బాట్ ద్వారా వినియోగదారులకు మరమ్మతుల సమాచారం అందించే విధానాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ లైన్లు, పోల్స్, కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.

అన్ని స్టోర్లలో నవంబర్ 30లోగా డిజిటల్ డిస్‌ప్లేలు ఏర్పాటు చేసి మెటీరియల్ నిల్వల వివరాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 'ఔశ్రీన్ ష్ట్రవ ూఅఅవ' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 20న మరోసారి పనితీరును సమీక్షిస్తానని తెలిపారు.

ఉద్యోగులు విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, పారదర్శకత పాటించాలని, నిర్లక్ష్యంపై చర్యలు తప్పవని సీఎండీ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నరసింహులు, డైరెక్టర్ (కమర్షియల్) సి. చక్రపాణితో పాటు చీఫ్ ఇంజినీర్లు, జ+వీలు, ూజులు, ణజులు, ఇతర విభాగాల అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

శ్రీమతి సోనియా గాంధీ గారి పుస్తకం -- తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే జ్ఞాపకం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 11 జన తెలంగాణ

శ్రీమతి సోనియా గాంధీ గారు తన ఆలోచనలు, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ఒక విశిష్ట పుస్తకరూపంలో ప్రజల ముందు ఉంచడం ఎంతో గర్వకారణమని, హర్షణీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గారు ట్విటర్ వేధికగా, ఈ పుస్తకం తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శ్రీమతి సోనియా గాంధీ గారు చూపిన చొరవ, రాష్ట్ర సాధనతో ఆమెకున్న ప్రగాఢ అనుబంధం తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ ఒక చిరస్మరణీయ అధ్యాయంగా మిగిలిపోతుందని కొనియాడారు.

ఈ పుస్తకం కేవలం అక్షరాల సమాహారం కాదని, తెలంగాణ ప్రజలతో సోనియా గాంధీ గారికి ఉన్న ఆత్మీయ బంధం, ఆమె నిబద్ధత, మరియు ఒక అపురూపమైన చారిత్రక వారసత్వానికి సజీవ ప్రతిబింబమని మంత్రి స్పష్టం చేశారు. ఎనలేని గౌరవం, ప్రగాఢ కృతజ్ఞతా భావంతో తెలంగాణ సమాజం తరఫున ఈ విశిష్ట రచనను మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు.

డిజిటల్ భవన నిర్మాణ అనుమతుల సేవలలో ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయడానికి థాయ్‌లాండ్ ప్రతినిధి బృందం



హైదరాబాద్ నవంబర్ 11 జన తెలంగాణ

జీహెచ్ఎంసీని సందర్శించింది

థాయ్ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడి సలహాదారు పీంగ్‌పనోర్ బూన్‌క్లమ్, ప్రోగ్రెసివ్ మూవ్‌మెంట్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ తానాథోర్న్ జువాంగ్‌రూంగ్‌రువాంగ్‌కిట్, ప్రోగ్రెసివ్ మూవ్‌మెంట్ ఫౌండేషన్ డైరెక్టర్ కుంతిదా రుంగ్రువాంగ్‌కియాట్ మరియు సైరామ్‌లతో కూడిన థాయ్‌లాండ్ ప్రతినిధి బృందం, పట్టణ పరిపాలన మరియు డిజిటల్ సేవల పంపిణీలో జీహెచ్ఎంసీ అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయడానికి మరియు అర్థం చేసుకోవడానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని సందర్శించింది. ఈ పర్యటన సందర్భంగా, జీహెచ్ఎంసీ అమలు చేసిన వినూత్న కార్యక్రమాల గురించి, ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతులు పొందే ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి మరియు సులభతరం చేయడానికి రూపొందించిన ఒకే సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన 'బిల్డ్‌నౌ యాప్' గురించి ప్రతినిధి బృందానికి వివరించారు.

ఒకే అప్లికేషన్ ద్వారా వివిధ వర్గాల భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు మరియు బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కుల (టీడీఆర్) సేవలను సులభతరం చేసే 'బిల్డ్‌నౌ ప్లాట్‌ఫారమ్' యొక్క ముఖ్య లక్షణాల గురించి ప్రతినిధి బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమం పౌరులు మరియు డెవలపర్‌ల కోసం పారదర్శకత, సామర్థ్యం, వేగవంతమైన ప్రాసెసింగ్ మరియు సులభ ప్రాప్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

పట్టణ పరిపాలనను మెరుగుపరచడం మరియు పౌర కేంద్రీకృత సేవలను అందించడం కోసం జీహెచ్ఎంసీ అనుసరిస్తున్న సాంకేతికత ఆధారిత విధానాన్ని ప్రతినిధి బృందం ప్రశంసించింది. ఈ సమావేశానికి హాజరైన పి. ఉదయ్ కుమార్, ఐఏఎస్, మరియు రాధిక గుప్తా, ఐఏఎస్, జీహెచ్ఎంసీ యొక్క డిజిటల్ పాలన కార్యక్రమాలు మరియు ఉత్తమ పరిపాలనా పద్ధతులపై తమ అంతర్దృష్టులను పంచుకున్నారు.

తెలంగాణ రక్షణ సేన సిక్కు మైనార్టీ విభాగం రాష్ట్ర కమిటీ నియామకం



తెలంగాణ రాజకీయ చరిత్రలోనే మొదటిసారిగా సిక్కు విభాగానికి ప్రత్యేక కమిటీ

హైదరాబాద్ : నవంబర్ 11 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మొదటిసారిగా సిక్కు మైనార్టీ విభాగానికి తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. సిక్కు మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్. జస్బీర్ సింగ్ సంధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్. హర్ ప్రీత్ సింగ్ ను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత నియమించారు. బుధవారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు పార్టీ చీఫ్ కవిత నియామక పత్రాలు అందజేశారు. రాజకీయ పార్టీల మైనార్టీ విభాగంలో ముస్లింలు, క్రిస్టియన్లతో పాటు సిక్కులు, ఇతర మైనార్టీలకు వివిధ పదవుల్లో అవకాశం ఇస్తారు. తెలంగాణ రక్షణ సేన మైనార్టీల్లోని ముస్లింలు, క్రిస్టియన్లకు వేర్వేరు కమిటీలు ప్రకటించగా.. ఇప్పుడు సిక్కు మైనార్టీల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మైనార్టీల్లోని ఒక్కో సెక్షన్ సమస్యలు ఒక్కోలా ఉన్నాయి కాబట్టి వారందరికీ న్యాయం చేసేందుకే వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేశామని కవిత ప్రకటించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 12, 2026

నవంబరు 14న గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ ర్యాలీ

శిల్పకళావేదిక నుంచి హెచ్ఐసీసీ వరకు కొనసాగనున్న ర్యాలీ
రాజకీయాలకు అతీతంగా పాల్గొననున్న గిగ్ వర్కర్లు
గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, ప్రమాద బీమా
చట్టం అమలుకు నిబంధనలు సిద్ధం.. సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు
ప్రత్యేక యాప్ ద్వారా గిగ్ వర్కర్ల నమోదు
శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
గిగ్ వర్కర్ల తరపున ప్రభుత్వానికి ప్రత్యేకంగా అభినందనలు
తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్





హైదరాబాద్, నవంబరు 11 జన తెలంగాణ

గిగ్ వర్కర్ల హక్కులు, సంక్షేమం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ వర్కర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న రాహుల్ గాంధీ వారికి న్యాయం చేయాలని సంకల్పించారని తెలిపారు. ఆ హామీని నెరవేర్చే దిశగా తెలంగాణలో గిగ్ వర్కర్ల చట్టాన్ని తీసుకొచ్చి, అమలుకు అవసరమైన నిబంధనలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు.

అంబేద్కర్ సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 6 లక్షల మంది గిగ్ వర్కర్లు వివిధ మల్టీనేషనల్ కంపెనీలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు, ఇతర ప్లాట్‌ఫామ్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. నిర్దేశిత సమయంలో డెలివరీ చేయాలనే ఒత్తిడి, ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ లేకపోవడం, కనీస సంక్షేమ సదుపాయాలు అందకపోవడం వంటి అంశాలు తమ దృష్టికి వచ్చాయన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక సంఘాలు, కార్మిక శాఖ అధికారులతో చర్చించి కనీస వేతనాల అమలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించడం, ప్రమాద బీమా, సంక్షేమ చర్యలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వంటి అంశాలను చట్టంలో పొందుపరిచినట్లు వివరించారు.

గిగ్ వర్కర్ల చట్టం అమలుకు అవసరమైన నిబంధనలు సిద్ధం చేశామని, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్లాట్‌ఫామ్ కంపెనీలు, కార్మిక సంఘాలతో పలుమార్లు చర్చలు జరిపి, వారి అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గిగ్ వర్కర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పటిష్ఠమైన అమలు వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు.

ఈ నెల 14న హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌కు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న నేపథ్యంలో గిగ్ వర్కర్లతో ప్రత్యేక ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. శిల్పకళావేదిక నుంచి హెచ్ఐసీసీ వరకు జరిగే ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొంటారని వెల్లడించారు. ఇది రాజకీయ ర్యాలీ కాదని, పూర్తిగా గిగ్ వర్కర్ల హక్కులు, సంక్షేమం కోసం నిర్వహించే కార్మికుల ర్యాలీ అని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గిగ్ వర్కర్లు ఇందులో పాల్గొంటారని పేర్కొన్నారు.

గిగ్ వర్కర్ల సమస్యలను నేరుగా వారి నుంచే తెలుసుకుని పరిష్కరించాలన్నది రాహుల్ గాంధీ విధానమని మంత్రి తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్ల సమస్యలు, వారి హక్కుల అంశాన్ని మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుందన్నారు.

గిగ్ వర్కర్ల నమోదు, వారి సమస్యలను తెలుసుకోవడం, సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేయడం కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. గిగ్ వర్కర్లు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎక్కువ మంది కార్మికులు భాగస్వాములైతే వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

తెలంగాణలో అమలవుతున్న గిగ్ వర్కర్ల చట్టం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

బీజేపీకి రాహుల్ గాంధీ అంటే ఎందుకంత భయమని మంత్రి ప్రశ్నించారు. ఢిల్లీలో జెన్‌జీ ఆందోళన చూసిన తర్వాత బీజేపీకి వారి శక్తి అర్థమైందన్నారు. అధికారం పోతుందన్న భయం పట్టుకుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలకు హామీలిచ్చి వాటిని నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, పెన్షన్లు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు ఒకేసారి రూ.22 వేల కోట్ల రుణమాఫీ చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజలకు ఏది మేలు చేస్తుందో ఆ పనిని చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ మాట్లాడుతూ.. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం గత మూడేళ్లుగా ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లామని తెలిపారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు గిగ్ వర్కర్ల చట్టం సాధించేందుకు నిరంతరం పోరాటం చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి గిగ్ వర్కర్ల చట్టాన్ని ఆమోదించి, అమలుకు అవసరమైన నిబంధనలు రూపొందించడం హర్షణీయమన్నారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, ప్రమాద బీమా, సంక్షేమ బోర్డు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలైతే లక్షలాది మంది గిగ్ వర్కర్లకు భరోసా లభిస్తుందని షేక్ సలావుద్దీన్ అన్నారు. గిగ్ వర్కర్ల తరపున ప్రత్యేకంగా ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ -- 45 127 ఉ 128 వార్డులు

జడణ వ్యర్థాల అక్రమ డంపింగ్ మరియు "నో బిన్ -- నో ట్రేడ్"పై ప్రత్యేక తనిఖీలు



సైబరాబాద్ నవంబర్ 11 జన తెలంగాణ

నార్సింగి సర్కిల్ -- 45 పరిధిలోని 127 మరియు 128 వార్డులలో నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాలు (జడణ వ్యర్థాలు) అక్రమంగా పారవేయడం, అలాగే వ్యాపార సంస్థలు "నో బిన్ -- నో ట్రేడ్" నిబంధనలు పాటించకపోవడంపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకున్నారు.

ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మొత్తం రూ.29,500/- జరిమానా విధించడం జరిగింది.

జరిమానాల వివరాలు:

జడణ వ్యర్థాలను అక్రమంగా పారవేసినందుకు: రూ.25,000/-

నో బిన్ -- నో ట్రేడ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు: రూ.4,500/-

మొత్తం జరిమానా: రూ.29,500/-

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ సంపత్ మరియు ఎస్ఎఫ్ఏల సహకారంతో నిర్వహించబడ్డాయి.

నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయరాదని, ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా చెత్త బిన్ ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు.

నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకముందు కూడా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు.

ఐటీ కారిడార్‌లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలి: ఎ+ూాణ-జూ సీఎండీ జితేష్ వి. పాటిల్

హైదరాబాద్, నవంబర్ 11, జన తెలంగాణ



హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఎ+ూాణజూ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

ఈ మేరకు బుధవారం ఆయన చిత్రపురి సొసైటీని సందర్శించి, ఐటీ కారిడార్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రతిపాదనను పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం పనిచేస్తున్న లాంకో హిల్స్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, అక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఇందులో భాగంగా అదనంగా 12.5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (ూ=) ఏర్పాటు పనుల పురోగతిని పరిశీలించారు.

సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి చేపట్టిన పనులపై సీఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ కారిడార్‌లో భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి, అందుకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందేలా అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా చిత్రపురి సొసైటీ ప్రతినిధులు సీఎండీ పర్యటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతిపాదిత విద్యుత్ అభివృద్ధి పనుల అమలుకు తమ సంపూర్ణ సహకారం, మద్దతు అందిస్తామని తెలిపారు.

ఈ తనిఖీలో చీఫ్ ఇంజినీర్ ఆర్.ఆర్. గోపయ్య, సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్, మాస్టర్ ప్లాన్ ఎస్ఈ ఆర్.ఆర్., గచ్చిబౌలి డీఈ, కొండాపూర్ డీఈ, లైన్స్ డీఈ, మాస్టర్ ప్లాన్ డీఈ, గచ్చిబౌలి ఏడీఈతో పాటు గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తమ్మిడి కుంటను అభివృద్ధి చేశాం

సి యం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 11 జన తెలంగాణ

తమ్మిడి కుంట చెరువు ప్రాంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొంతమందికి నష్టం జరిగినా...

కొన్ని తరాలకి మంచి భవిష్యత్తును ఇవ్వాలని తమ్మిడి కుంటను అభివృద్ధి చేశాం అని

14 ఎకరాలకు కుంచించుకు పోయిన చెరువును 30 ఎకరాలకు విస్తరించాం అని

అక్కినేని నాగార్జున మంచి మనసుతో ముందుకు వచ్చి 2 ఎకరాలు ప్రభుత్వానికి అందించారనీ

సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలో కూడా నాగార్జున హీరోగా నిలిచారన్నారు

హైదరాబాద్ సైట్ అంటేనే రాక్స్ అండ్ లేక్స్ సిటీ అని

హైదరాబాద్ లో 1372 చెరువులుంటే రకరకాల కారణాలతో 50 శాతం చెరువులు మాయమయ్యాయి.

చెరువుల ఆక్రమణలతో వర్షాలు వస్తే రోడ్లపై నీళ్లు నిలిచే పరిస్థితి అని

కాలనీలు జలమయం అవుతున్నాయి

ఈ పరిస్థితిపై ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలి

ఆనాడు మూసీ వరదల నుంచి నగరాన్ని కాపాడేందుకు నిజాం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారన్నారు

వికారాబాద్ నుంచి మొదలైన ముచుకుందా నది... మూసా, ఈసా కలసిన చోట మూసీగా మారింది

ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో నదీ నాగరికత అభివృద్ధి చెందింది అని

ఆనాడే ఇది గుర్తించి వందేళ్ళ క్రితమే నిజాం మూసీ నదీ పరివాహకాన్ని అభివృద్ధి చేశారు.

కానీ ఇప్పుడు మూసీ కాలుష్యమయంగా మారిపోయింది

మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు

ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నల్లగొండ ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు

అందుకే ఈ పరిస్థితి మారాలని మూసీ పునరుజ్జీవనం చేపట్టాలని నిర్ణయించాం

ప్రకృతిని పరిరక్షించాలన్నదే నా ఆలోచన అని అన్నారు

హైదరాబాద్ ను విశ్వనగరంగా నిలబెట్టడం కోసమే మా తపన.

అందులో భాగంగానే చెరువులను పునరుద్ధరిస్తున్నాం.

ఇందుకు సహకరించిన అందరినీ అభినందిస్తున్నా. అని పేర్కొన్నారు

మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందే.

మూసీ ప్రక్షాళనలో ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది

రాజకీయాలకు అతీతంగా ఇందుకు కలిసి నడవాల్సిన అవసరం ఉందనీ తెలిపారు

త్వరలోనే మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులు ప్రారంభించుకోబోతున్నాం.

నగర ప్రజల జీవితాలు మూసీ నదితో ముడిపడి ఉన్నాయి. అని

నదుల పేర్లు ఆడబిడ్డలకు పెట్టుకునే సంస్కృతి మనది.

మూసీ నది సుందరీకరణ కాదు.. మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం

మూసీని ప్రక్షాళన చేయాల్సిందే.. చెరువులను ఆక్రమణల చెర నుంచి విడిపించాల్సిందే అని తెలిపారు

ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అభివృద్ధికి రాజకీయాలకి అతీతంగా కలిసి రావాలని కోరుతున్నా. అని

నిన్నటి వరకు శిల్పారామం గురించే మాట్లాడుకున్నారు అని

ఇవాళ్టి నుంచి తమ్మిడి కుంట గురించి మాట్లాడుకుంటారు

ఇక నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు... వర్క్ ఫ్రమ్ తమ్మిడి కుంట అంటారు

ఇక్కడ భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశిస్తున్నా అని అన్నారు

ఇక్కడ లేక్ ఎకానమీని అభివృద్ధి చేసుకుందాం.

చెరువు ఆవరణలో ఒక జమ్మి చెట్టును నాటాలని రంగనాథ్ గారికి సూచన చేస్తున్నా అని

అలా చేస్తే దసరా వేడుకలకు చెరువులు వేదికగా మారుతాయి. మన సంస్కృతిని కాపాడుకోవడానికి చెరువులు వేదిక అవుతాయి. అని పేర్కొన్నారు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బండి రమేష్

కూకట్‌పల్లి నవంబర్ 11 జన తెలంగాణ



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని హేమదుర్గ భవన్‌లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మైనారిటీ వర్కింగ్ చైర్మన్ షేక్ నవాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగ బండి రమేష్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేశారని కొనియాడారు. దేశ సమైక్యత, మత సామరస్యం, విద్యా ప్రగతి కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సోదరభావం, విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ , లక్ష్మయ్య, పుష్ప రెడ్డి ,పాషా ,సల్మాన్ ,లక్ష్మణ్ గౌడ్, జమీర్ ,ఎజాజ్, సల్మాన్ , రమణ ,మస్కుదలి, ప్రసన్నకుమార్, కిట్టు ,సుధాకర్ ,ప్రకాష్ ,ముదిరాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగర్ గ్రామంలో రైతులకు ఫెరోమోన్ ట్రాప్‌ల పంపిణీ -- రైతు శిక్షణా క్షేత్ర పాఠశాల (ఖీఖీూ) కార్యక్రమం





మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో కేంద్ర సమగ్ర సస్యరక్షణ కేంద్రం (జస్రూవీజ), హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతు శిక్షణా క్షేత్ర పాఠశాల రైతుల క్షేత్ర పాఠశాల(ఖీఖీతీఎవతీం ఖీఅవశ్రీఎ ూాఎష్ట్రశీశీశ్రీ -- ఖీఖీూ) కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా, చేగుంట మండలం, అనంతసాగర్ గ్రామంలో రైతులకు ఫెరోమోన్ ట్రాప్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఎంటమాలజీ) శ్రీ హొన్నప్పగౌడ ఎఫ్ ఎఫ్ ఎస్ ఖీఖీూ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, వరి పంటలో కాండం తొలిచే పురుగు స్టెంబోరర్ (స్రూవఎ దీశీతీవతీ) నివారణలో ఫెరోమోన్ ట్రాప్‌ల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పురుగుల ఉనికిని గుర్తించడం, వాటి ఉధృతిని పర్యవేక్షించడం మరియు పర్యావరణహిత సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ఐ పి ఎం (స్రూవీ) అమలు గురించి అవగాహన కల్పించారు.

అదేవిధంగా, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (స్రూా) శ్రీ ఉదయ్ శంకర్ వివిధ పంటల్లో పురుగుల ఉనికిని పర్యవేక్షించడానికి మరియు వాటి యాజమాన్యంలో ఫెరోమోన్ ట్రాప్‌ల వినియోగం, ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, రైతులకు ఎన్ పి ఎస్ ఎస్ నేషనల్ పేస్ట్ సర్వేలెన్స్ సిస్టం (చీఖీఅశీఱుశ్రీవర్ ూాబతీజవఱుశ్రీశ్రీఅఎవ ూాఎర్వఎ) మొబైల్ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా పంటల్లో చీడపీడలను గుర్తించడం, వాటి ఉనికిని పర్యవేక్షించడం మరియు చీడపీడల సమాచారం సకాలంలో నమోదు చేయడం గురించి వివరించారు.

రసాయన పురుగుమందుల అనవసర వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా శాస్త్రీయమైన, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీధర్ , ఉప సర్పంచ్ స్వామి , వార్డు మెంబర్ శ్రీనివాస్ మరియు గ్రామ రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధి ప్రత్యేక నిధులు మంజూరు కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే జారే, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు



నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, నియోజకవర్గానికి ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు కేటాయించి మంజూరు చేయాలని కోరుతూ అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించి ప్రత్యేక నిధుల మంజూరుకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం భౌగోళికంగా విస్తరించి ఉండటంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు అవసరమని, ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ తదితర మండలాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల కల్పన, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలు, మారుమూల ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఎమ్మెల్యే వినతిపై ముఖ్యమంత్రి సానుకూల స్పందన

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందించిన వినతిపత్రంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని, అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు హామీ ఇచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించడం పట్ల ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా హామీ ఇవ్వడం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధే లక్ష్యం

నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొన్నారు.

ఈరోజు హుజూర్నగర్ ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం





ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్ ఆధ్వర్యంలో శ్రీయుత గౌరవనీయులైన మాజీ మార్కెట్ చైర్మన్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య గౌడ్ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి సహకారాలతో కార్యక్రమాన్ని ఏర్పరిచారు అలాగే నాగన్న గారు యూనియన్ సభ్యులకి యూనియన్ అధ్యక్షులకి లేబర్ కార్డు విషయంలో యాక్సిడెంట్ జరిగితే పది లక్షల రూపాయలు నార్మల్ డెత్ కు రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా వస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రం అంగన్వాడి టీచర్లకు ఆయాలకు సెలవులు ఆటో కార్మికులకు కూడా మినిమం 30 రూపాయలు చార్జి చేశారని కూడా మాట్లాడారు అలాగే కార్మికులకు చాలావరకు న్యాయం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పాశం రామరాజు యాదవ్ సూర్యాపేట జిల్లా కోశాధికారి చింతకాయల రాము మహిళా హుజూర్నగర్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి ఆ ఐ గోడం యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న హుజూర్నగర్ మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ భూతం శీను ఆశ వర్కర్ యూనియన్ సభ్యురాలు గొర్రె సుజాత సిహెచ్ జ్యోతి సాయిరాం మరియు తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు

ప్రకటించినట్లు వివరించారు తెలంగాణ రాష్ట్రం

బొల్లంపల్లి ఎస్బీఐ మినీ బ్యాంకులో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

- 14 మహిళా సంఘాలకు రూ.లక్షల్లో నష్టం జరిగిందని సభ్యుల ఆవేదన
- నిధులు రికవరీ చేసి న్యాయం చేయాలని మహిళా సంఘాల డిమాండ్



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామంలోని ఎస్బీఐ మినీ బ్యాంకులో మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలోని 14 మహిళా సంఘాలకు చెందిన పొదుపు సొమ్ములో అవకతవకలు జరిగాయని సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మినీ బ్యాంకు నిర్వాహకుడు లస్కర్ వెంకటేష్ వ్యవహారశైలిపై మహిళా సంఘాల సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సీసీ గెల్వమ్మ మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, నిధుల లావాదేవీల్లో జరిగినట్లు భావిస్తున్న అవకతవకలను గుర్తించినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని వారు ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాల వివరాల ప్రకారం.. శ్రీ సాయిరాం గ్రూపునకు రూ. 1.60 లక్షలు, నవోదయ మహిళా సంఘానికి రూ. 63 వేలు, శ్రీ విద్య సంఘానికి రూ. 1.14 లక్షలు, శ్రీలక్ష్మి సంఘానికి రూ. 1.10 లక్షలు, మహాత్మాగాంధీ సంఘానికి రూ. 25 వేల చొప్పున నిధుల విషయంలో అవకతవకలు జరిగినట్లు సభ్యులు పేర్కొంటున్నారు. వీటితోపాటు శివశంకర్ మైసమ్మ, శివశంకర్, గీత, సాయికిరణ్ తదితర మహిళా సంఘాల్లోనూ నిధుల లావాదేవీలపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై ప్రశ్నించిన మహిళా సంఘాల సభ్యులను, గ్రామస్తులను దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. సంబంధిత అధికారులు, ఎస్బీఐ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బ్యాంకు లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దుర్వినియోగమైనట్లు నిర్ధారణ అయిన మొత్తాన్ని రికవరీ చేసి బాధిత మహిళా సంఘాలకు తిరిగి అందజేయాలని కోరారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఈనెల 21 న సారపాక లో టీజేఎంయు మహాసభలు

- కరపత్రాలను ఆవిష్కరించిన భద్రాద్రి రామాలయం ఈవో దామోదర్ రావు



తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టిజేఎంయు) ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన సారపాకలో నిర్వహించనున్న పినపాక, భద్రాచలం నియోజకవర్గ స్థాయి ద్వితీయ మహాసభల ప్రచార కరపత్రాలను భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి దామోదర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధనకు నిర్వహిస్తున్న ఈ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ?అనంతరం భద్రాచలం పేపర్ బోర్డు ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్‌ను యూనియన్ ప్రతినిధులు కలిసి కరపత్రం అందజేసి, మహాసభల విజయవంతానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ?సారపాక గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్ (రైతు వేదిక దగ్గర) లో నిర్వహించే ఈ మహాసభలకు నియోజకవర్గ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయ రాఘవేంద్ర, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్, అశ్వారావుపేట డివిజన్ అధ్యక్షులు హనుమంతరావు, మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ, నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల అసైన్డ్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించాలి

- దళితుల భూముల స్వాధీనాన్ని నిలిపివేయాలి: అనిల్ కుమార్



దళిత పేదలకు ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూములకు సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించాలని, అభివృద్ధి, పరిశ్రమల పేరుతో దళితుల సాగు భూములను స్వాధీనం చేసుకునే చర్యలను నిలిపివేయాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలోని బాలసముద్రం జిల్లా కార్యాలయంలో రాజారపు రత్నం అధ్యక్షతన జరిగిన దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించాలని, భూముల వివరాలపై జిల్లా వారీగా సమగ్ర సర్వే నిర్వహించి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. దళితుల భూములను ఇతర అవసరాలకు మళ్లించే ముందు బాధిత రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, చట్టబద్ధమైన పరిహారం, పునరావాసం కల్పించకుండా భూములను స్వాధీనం చేసుకోరాదన్నారు. దళితుల భూముల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. భూముల హక్కుల సాధన కోసం దళిత సంఘాలు, ప్రజాస్వామిక శక్తులు, భూమిలేని పేదలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీకేఎంయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాట్టేపాక రవి, నాయకులు పద్మ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమం ప్రారంభం

- కోతులనడుమ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ప్రారంభించిన నాయకులు



ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని బుధవారం కోతులనడుమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రోజువారీ కూలి పనులకు వెళ్లే పేద కుటుంబాల తల్లిదండ్రులకు తమ పిల్లలకు అల్పాహారం అందించడం కొన్నిసార్లు కష్టంగా మారుతుందని, అలాంటి కుటుంబాల విద్యార్థులకు పాఠశాలలోనే నాణ్యమైన అల్పాహారం అందించడం గొప్ప నిర్ణయమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ప్రభుత్వానికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాణోత్ రాజ్, గ్రామ సర్పంచ్ మాట్ల లింగయ్య, ఉప సర్పంచ్ దుంద్ర శీను, వార్డు సభ్యులు ఎర్రోళ్ల చైతన్య కుమార్, పల్లె రాకేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, శ్రీపతి మొగిలి, పెద్దగొల్ల రాజు యాదవ్, ఎర్రోళ్ల రమేష్, తిరుపతి, బకయ్య, కాశరాజు రమేష్, మాట్ల చిరంజీవి, తాళ్లపల్లి హరీష్, మల్లికార్జున్, ఎర్రోళ్ల వేణు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు మైనంపల్లి ఆశీస్సులు

- మౌనిక--ప్రతీప్‌లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే.. సందడిగా సాగిన వివాహ వేడుక



కాప్రా సర్కిల్ పరిధిలోని జై జవాన్ కాలనీలో ఉన్న మద్దూరి స్వరూప గార్డెన్స్‌లో అత్తినారపు సాగర్, సరస్వతి దంపతుల కుమార్తె డాక్టర్ మౌనిక, ప్రతీప్‌ల వివాహ వేడుక వైభవంగా నిర్వహించారు.

ఈ వేడుకకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం కలిసి జీవించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, సన్నిహితులు నూతన దంపతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్, కాంగ్రెస్ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎస్.ఆర్. ప్రసాద్, సత్యం సాగర్, సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బి.కె. శ్రీనివాస్, సి.హెచ్. కపిల్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, రాఘవన్, సంపత్, మధుసూదన్ రెడ్డి, కుట్టి శ్రీనివాస్ యాదవ్, బిల్డర్ కృష్ణ, నంద్యాల సుధారాణి నాయుడు, రాజేష్, రాజు, మహేష్, పవన్, శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ యాదవ్, ధరణ్, చందు సాగర్, ప్రవీణ్ జాన్సన్, సర్వే నరేష్, సత్యనారాయణ, చందు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో ఉన్న సిమెంటు బస్తాలను వెంటనే తొలగించాలి





లాలు తండా బిజెపి బూత్ అధ్యక్షుడు కొర్ర మల్లేష్ కోరారు

అంగన్వాడీ కేంద్రంలో సిమెంట్ బస్తాలను నిల్వ చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లాలు తండా బిజెపి బూత్ అధ్యక్షుడు కొర్ర మల్లేష్ ఆరోపించారు, వెల్దండ మండల పరిధిలోని లాలు తండా అంగన్వాడి కేంద్రంలో సిమెంటు బస్తాలను నిల్వ చేయడం జరిగింది, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కొర్ర మల్లేష్ మాట్లాడుతూ సిమెంట్ బస్తాల నుంచి వచ్చే దుమ్ము ధూళి వల్ల విద్యార్థులకు దురద మరియు చర్మ వ్యాధి అనారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, అలాగేచిన్నారి విద్యార్థులు చదువుకునే ప్రదేశంలో ఇలా నిర్మాణ సామాగ్రి ఉంచడం సరికాదు, దీనివల్ల పిల్లలు ఆడుకోవడానికి స్థలం లేకపోవడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రం వద్ద ఉన్న సిమెంట్ బస్తాలనే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని బిజెపి బూత్ అధ్యక్షుడు కొర్ర మల్లేష్ కోరారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 12, 2026

ఎల్ నినో పరిస్థితులలో వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి,

•జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ఎల్ నినో పరిస్థితులలో బియ్యం వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో సమత రైస్ డిపో
వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ సదానందం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 482 రూపాయలు, బి.పి.టి. పాత బియ్యం 1 వేయి 638 రూపాయలు, హెచ్.ఎం.టి. పాత బియ్యం బస్తా 1 వేయి 950 రూపాయలు, జె.ఎస్.ఆర్. పాత బియ్యం 1 వేయి 976 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.
అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ లలో శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ రైస్ డిపో, దేవుడా రైస్ డిపో వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. కొత్త బియ్యం బ్యాగ్ ను 1 వేయి 430 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 612 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 898 రూపాయలు, హెచ్.ఎం.టి. పాత బియ్యం బస్తా 1 వేయి 976 రూపాయలు, జె.ఎస్.ఆర్. పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున నిర్ణీత గరిష్ట ధరలకు విక్రయించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని, భోజనం నాణ్యత, వంటశాల పరిసరాలు, పరిశుభ్రత తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాల తయారీలో పరిశు



భ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. జి.ఓ. నం. 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్లపల్లిలో రోడ్డు ప్రమాదం -- రక్తస్రావంతో అపస్మారక స్థితిలో పడిపోయిన వ్యక్తి.. పోలీసుల తక్షణ స్పందన



ఊట్లపల్లి గ్రామం నుంచి అశ్వరావుపేటకు వెళ్లే మార్గంలో ఆంజనేయస్వామి విగ్రహం దాటి కొంత ముందుకు, ఇటీవల భారీ వర్షాల కారణంగా రహదారి కొంతమేర కోతకు గురైన ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.
ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అదుపుతప్పి ఏదో వస్తువును ఢీకొట్టి రోడ్డుపై పడిపోయాడు. అతను దేనిని ఢీకొన్నాడనే విషయం తెలియలేదు. ప్రమాదంలో అతని ముక్కు నుంచి తీవ్రంగా రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితిలో పడిపోయాడు.
వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని రోడ్డుపక్కకు జరిపి, ముఖంపై నీళ్లు చల్లి స్పృహలోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో సీఐ, ఎస్ఐ గార్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఎస్ఐ గారు వెంటనే కానిస్టేబుళ్లను సంఘటనా స్థలానికి పంపించారు. పోలీసులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు.

ట్రస్మ జిల్లా అధ్యక్షులు గా చుక్క అల్లాజీ గౌడ్.



తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ట్రస్మ రాష్ట్ర సలహాదారులు తల్లోజు వెంకటయ్య , ట్రస్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు జోసెఫ్ సమక్షంలో జరిగిన సమావేశంలో బుధవారం ఎన్నుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా విద్యారంగ అభివృద్ధికి, ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేసే ఉద్దేశంతో వివిధ పదవులకు సమర్థులైన విద్యాసంస్థల నిర్వాహకులను నియమించారు.
జిల్లా అధ్యక్షులు.గా చుక్క అల్లాజీ గౌడ్. లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్, అమంగల్.
జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. సి. కృష్ణ యాదవ్. వికాస్ హైస్కూల్, నందిగామ మండలం.
జిల్లా కోశాధికారి ట్రెజర్. బండ్యాల వెంకట్ రెడ్డి ఆదర్శ విద్యాలయం, కేతంపేట మండలం.
జిల్లా ఉపాధ్యక్షులు. ఉడుతల శ్రీనివాస్ గౌడ్ నవోదయ విద్యాలయం, మాడ్గుల మండలం.
జిల్లా జాయింట్ సెక్రటరీ. గంగుల శ్రీనివాస్ రెడ్డి అక్షర హైస్కూల్, తలకొండపల్లి
రాష్ట్ర జాయింట్ సెక్రటరీ. నల్లబోలు సుధీర్ రెడ్డి. అరబిందో హైస్కూల్, అమంగల్ మండలం.
రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అవ్వారి నిరంజన్ రిషి టాలెంట్ స్కూల్, అమంగల్ మండలం.
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్బిమల్ల శ్రీరామ్ సెయింట్ జోన్స్ కాన్సెప్ట్ స్కూల్, అమంగల్ మండలం.
ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ చుక్క అల్లాజీగౌడ్ గారు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యారంగంలో నాణ్యమైన విద్యను అందించేందుకు, పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు.
అలాగే ట్రస్మా రాష్ట్ర కమిటీ మార్గదర్శకత్వంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.
నూతన కమిటీ సభ్యులకు పలువురు విద్యావేత్తలు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.
ఈ సమావేశంలో టాస్మ్ అమనగల్ డివిజన్ అధ్యక్షులు శ్రీ అవ్వారి శివలింగం, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్, వెంకన్న, విష్ణువర్ధన్ రెడ్డి, బిజు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలి -- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



వచ్చే ఏప్రిల్ నాటికి గోదావరి పుష్కరాల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాంలి
వివిపి లకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా వేరువేరుగా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం
రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలంలోని గోదావరి నదీ తీర ప్రాంతాల్లో చేపడుతున్న ఘాట్ల అభివృద్ధి పనులు, ఆలయ పరిసరాల అభివృద్ధి మరియు ఇతర మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.
బుధవారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు మరియు నూతన గోదావరి పుష్కర ఘాట్ నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, కన్సల్టెంట్లు, ఆర్కిటెక్టులు, కాంట్రాక్టర్లు మరియు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
సమావేశంలో శాఖల వారీగా చేపట్టిన పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులు, ఎదురవుతున్న సమస్యలు మరియు పనుల పూర్తి చేయడానికి అవసరమైన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ విదేశాల నుండి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుటకు అవకాశం దొరుకుతుందని తప్పనిసరిగా గోదావరి పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, సురక్షితమైన స్థానాలు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు, రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, పారిశుధ్యం, డ్రైనేజీ, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా మరియు అగ్నిమాపక ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.
ముఖ్యంగా పుష్కర వనం కోసం అనువైన స్థలం సేకరించాలని, వివిపి లకు భక్తులకు వేరువేరుగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని అలాగే భక్తుల కోసం డార్మెటరీలు సిద్ధం చేయాలని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు పుష్కర ఘాట్ పనులకు కలిపి 348 కోట్ల 59 లక్షలు నిధులు విడుదల చేసినందున అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులను నిర్దేశిత

గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, పనుల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకుని, ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని తెలిపారు.
గోదావరి పుష్కరాల నిర్వహణకు భద్రాచలాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేసే లక్ష్యంతో అధికారులు సమష్టి బాధ్యతతో పనిచేసి, అభివృద్ధి పనులన్నింటినీ శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని, శాఖల మధ్య ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, పనులు మాత్రం ఆపవద్దని ఆమె అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, డిపిఓ అనూష, ట్రాన్స్కో ఎస్సీ మహేందర్, డీఎంహెచ్ఓ తుకారం రాథోడ్, డి ఎ వో భగవాన్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో 'కేక్ హౌస్ బేకరీ' ప్రారంభించిన ఎమ్మెలె కసిరెడ్డి.



ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో ముందుకు రండి: ఎమ్మెల్యే కసిరెడ్డి
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోయువతకు ఆదర్శంగా నిలిచేలా 12వ వార్డు శాంతినగర్ కాలనీకి చెందిన నల్లబోలు సాయికిరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'కేక్ హౌస్ బేకరీ' షాపును మన ప్రియతమ నేత, కల్వకుర్తి ముద్దుబిడ్డ గౌరవ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి. మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్, స్థానిక ఎస్ హేచ్వో. వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దళిత సంఘాల జిల్లా నాయకుడు పసుపుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,ఆమనగల్ మండల టౌన్ అధ్యక్షులు శివలింగం శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే గారు పూజలు నిర్వహించి కేక్ హౌస్ బేకరీని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ, నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలం వృధా చేసుకోకుండా, తమకు నిపుణత, ఆసక్తి కలిగిన రంగంలో స్వయం ఉపాధిని ఎంచుకోవాలని కోరారు. సాయికిరణ్ లా ప్రతి యువకుడు ధైర్యంగా ముందుకు అడుగు వేసి, తన కాళ్లపై తాను నిలబడటమే కాకుండా, మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.
యువత స్వయం ఉపాధి వైపు అడుగు వేస్తే ప్రజాప్రభుత్వం, తన పూర్తి సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..కేన్ఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా. మున్సిపల్ కో ఆప్షన్. ఖాదర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం. మున్సిపాలిటీ కౌన్సిలర్ అనిత శ్రీనివాసరెడ్డి. సింగిల్. విండో డైరెక్టర్ మల్లయ్య. సర్పంచ్ మంగ్లీ రాములు. ఉప సర్పంచ్. విజయ్ రాథోడ్.సురేష్ నాయక్. గిరిజన ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణా నాయక్. కొండల్ రెడ్డి. శ్రీకాంత్. పర్వతాలు.కరీం.సురేష్ నాయక్. శీను నాయక్. మైసయ్య. రఘు.పూసల పరమేష్.మహేష్.సీతా పెద్దయ్య. పురుషోత్తం.నరసింహ.గోల్డ్ రాము.కండే సాయి.ఎంగలి ప్రసాద్. శివ.తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం,

•జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,





భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయులలో ఒకరని, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన రంగాల అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి దేశ ప్రగతికి ఎంతో దోహదపడిందని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగం పొందేందుకు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక సమానత్వానికి, దేశాభివృద్ధికి ప్రధాన సాధనమని ఆజాద్ భావించారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడ బిడ్డ పెళ్ళికి మాజీ సర్పంచ్ శేఖర్ 20 వేల ఆర్థిక సహాయం అందజేత



వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ యాదవ్ కూతురు మేఘన వివా హానికి కుప్పగాండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయాన్ని అందజేయ డం ఎంతో ఆనందంగ ఉందని శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలకిష్టయ్య గౌడ్ మాజీ వార్డు సభ్యులు గోరటి పారేషా కానుగుల శేఖర్ ఎండీ జాంగి ర్ తిరుపతయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 12, 2026

భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి,

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,





రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతం చేసి, పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, సర్వే ఉ ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత శాఖల అధికారులతో భూ రీసర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక అంశాలు, రైతుల స్పందన, సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదని, తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూ యజమానికి వారి భూమిపై స్పష్టమైన హక్కులు, ఖచ్చితమైన సరిహద్దులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 10 వేల 954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో ఒక్కో జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 2 వేల 720 గ్రామాలలో రీసర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1 వేయి గ్రామాలలో సర్వే పనులు ప్రారంభం కాగా, 416 గ్రామాలలో సర్వే ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన గ్రామాలలో పనులను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

భూ రీసర్వే చేపట్టే సమయంలో పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, సెత్వార్, టిప్పన్, ఎఫ్.ఎం.బి., గ్రామ నక్షాలు, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణం, సబ్ డివిజన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, రికార్డులలో ఉన్న వివరాలను క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులతో సరిపోల్చుకుంటూ సర్వే నిర్వహించాలని తెలిపారు. భూముల సరిహద్దులు, సర్వే నంబర్ల విభజనలు, విస్తీర్ణంలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి సంబంధిత ఆధారాలతో పరిశీలించాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. భూ రీసర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్, రోవర్లు, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, క్యూ జి ఐ ఎస్ వంటి సాంకేతిక పద్ధతుల ద్వారా భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన భూముల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి భద్రపరచాలని, భూముల విస్తీర్ణం, సరిహద్దులు, సర్వే నంబర్లు తదితర వివరాలను సాంకేతిక వ్యవస్థలలో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో అత్యంత కీలకమైన అంశంగా భూ యజమానులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, వారి భూముల విస్తీర్ణం, సరిహద్దులు, సర్వే నంబర్లు, ఇతర వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. నోటీసులు సంబంధిత భూ యజమానులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను నిర్వహించాలని సూచించారు. భూ యజమానులకు తమ భూముల వివరాలపై ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించుకునే అవకాశం కల్పించాలన్నారు. రీసర్వేలో గుర్తించిన భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలపై రైతులు, భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయకుండా రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతి అభ్యంతరానికి సంబంధించిన వివరాలు, దరఖాస్తుదారుల వివరాలు, సంబంధిత సర్వే నంబర్లు, సమర్పించిన ఆధారాలు నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని తెలిపారు. అవసరమైన సందర్భాలలో పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నక్షాలు, ఇతర భూ పత్రాలను పరిశీలించి, సంబంధిత భూ యజమానుల వాదనలు విన్న అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సర్వే ఫలితాలతో ఏకీభవించని భూ యజమానులకు వర్తించే నిబంధనల ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశాన్ని తెలియజేయాలని తెలిపారు. అప్పీళ్లను సంబంధిత సమర్థ అధికారుల పరిధిలో స్వీకరించి, విచారణ నిర్వహించి, తగిన ఆధారాల ఆధారంగా పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభ్యంతరాలు, అప్పీళ్లను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ రీసర్వే కార్యక్రమంపై రైతులు, భూ యజమానులు, గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, రీసర్వే చేపట్టేందుకు గల కారణం, సర్వే విధానం, భూముల హద్దుల గుర్తింపు, నోటీసుల జారీ, అభ్యంతరాల సమర్పణ, ఆపిల్ విధానం అంశాలపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ సభలు, రైతు సమావేశాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలు, మైక్ ప్రకటనలు, ఇతర సమాచార మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరాలు తెలియజేయాలని సూచించారు. రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, భూముల సరిహద్దుల నిర్ధారణ, భవిష్యత్తులో భూ వివాదాల నివారణ, డిజిటల్ భూ రికార్డుల ప్రాధాన్యతపై రైతులకు వివరించాలని తెలిపారు. ప్రజలలో ఉన్న అపోహలు, సందేహాలను నివృత్తి చేసి, ప్రతి భూ యజమాని ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రీసర్వే పూర్తయిన గ్రామాలలో ప్రతి భూ కమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా భూదార్ నంబర్ కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణం, సంబంధిత రికార్డుల వివరాలను సమగ్రంగా నమోదు చేసి భూ భారతి పోర్టల్‌తో అనుసంధానం చేయాలని తెలిపారు. భూములకు సంబంధించిన వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, ముటేషన్ల సమయంలో భూ యజమానులకు ఎదురయ్యే సమస్యలను తగ్గించేలా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని రీసర్వే గ్రామాల వారీగా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), రాజస్వ మండల అధికారులు, సబ్ కలెక్టర్లు, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో సర్వే ప్రారంభం, పూర్తయిన పనులు, నోటీసుల జారీ, అభ్యంతరాల స్వీకరణ, అప్పీళ్ల పరిష్కారం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సర్వే సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరికరాలు, శిక్షణ, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. భూ రీసర్వే అనేది కేవలం భూముల కొలతలకు సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా ప్రతి భూ యజమానికి భద్రమైన హక్కులు కల్పించే కీలక కార్యక్రమమని, అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, సమన్వయంతో పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద అర్హులైన పేదలకు కేటాయించిన స్థలాల విషయంలో ఎవరూ అనవసరంగా అభ్యంతరాలు వ్యక్తం చేయడం, లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించడం, స్థలాల వద్ద సమస్యలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడకుండా పర్యవేక్షించాలని తెలిపారు. భూ రీసర్వే నిర్వహించే సమయంలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన వివరాలను సంబంధిత రికార్డులతో పరిశీలించాలని, ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు తలెత్తితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి కేటాయించిన స్థలాలలో ఇళ్ల నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో రీ సర్వే ప్రక్రియ నిమిత్తం అవసరమైన రోవర్లను అధికారులకు అందించి ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సర్వే ఉ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్ టియు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ జన్మదిన వేడుకలు





బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

అఖిలభారత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎరగాని నాగన్న గౌడ్ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది

ఈరోజు హూజూర్ నగర్ పట్టణం లో హూజూర్ నగర్ నియోజకవర్గ పాస్టర్ ఫేలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో నాగన్న జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి అలుపెరగక

ప్రజలే తమ కుటుంబం గా భావించి కార్మిక సంఘాల ను బలోపేతం చేస్తు కార్మికుల శ్రేయస్సే ప్రాణం గా పనిచేస్తున్న నాగన్న ప్రజా జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం మని వారు కొనియాడారు గౌరవ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తున్ను నాగన్న ఉన్నత పదవులు అవిరొదించాలని ప్రార్థించారు

ఈ కార్యక్రమం లో హూజూర్ నగర్ నియోజకవర్గ పాస్టర్ ఫేలోషిప్ కమిటీ చైర్మన్ యం బెంజమిన్

గౌరవ అధ్యక్షులు కె జె ఉదయ్ బాబు

ఉపాధ్యక్షులు టి కృపాదానం గౌరవ సలహాదారులు ఎ మత్తయి

గరిడేపల్లి మండల పాస్టర్ ఫేలోషిప్ కమిటీ అధ్యక్షులు ఎ రమేష్ ఉపాధ్యక్షులు జాన్ వెస్లీ

సెక్రటరీ ఐజాక్ న్యూటన్ తదితరులు పాల్గొన్నారు

దాచేపల్లి వీరభద్రాన్ని పరామర్శించిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు

హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాచేపల్లి వీరభద్రని అశ్వారావుపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు పరామర్శించారు.

ఈ సందర్భంగా వీరభద్రం ఆరోగ్య పరిస్థితిని అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎలాంటి అత్యవసర



పరిస్థితి ఏర్పడిన తన ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారి కుటుంబానికి పూర్తి భరోసా కల్పించారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి ఫణీంద్ర(నాని), కొట్టే శ్రీనివాసరావు, కెల్లా సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేగుబల్లిలో మహిళా సమైక్య భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు .

భద్రాచలం నియోజకవర్గం,

దుమ్ముగూడెం మండలం, రేగుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రేగుపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవన్ నిర్మాణానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావుకొబ్బరికాయ కొట్టి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రసంగిస్తూ, మహిళా సమైక్య భవన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత బాధ్యులకుసూచించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, అభిమానులు, మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంప ఖలీల్ కి ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ పదవి ఇవ్వాలి

నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన సీనియర్ నాయకుడు ఎంపీ ఖలీల్ కి ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ పదవి ఇవ్వాలి యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రఫీ గత నాలుగు నాలుగు శతాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ ఒకే ఓకే జెండా ఒకే సిద్ధాంతం ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఖలీల్ కి డైరెక్టర్ పదవి ఇవ్వాలి ఎమ్మెల్యే ఎలక్షన్ ఎంపీ ఎలక్షన్ మునిసిపల్ ఎలక్షన్ క్రియాశీలక పాత్ర పోషించారు.నాటి స్వర్గీయ జైపాల్ రెడ్డి ఎడ్మ కృష్ణారెడ్డి. వంశీచంద్ర రెడ్డి.ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అందరికీ సుపరిచితుడుగా ఉన్నారు. పార్టీలో వివాద రహితుడిగా సోమ్ముడిగా పార్టీ విధే యుడిగా పార్టీ విధేయుడిగా 40 ఏళ్లుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి కీర్తి శేషులు పంతు నాయక్ మంచి మిత్రబృందం కొనసాగించారు.మోసే నాయకులను నమ్మకుండా పారాషూట్ నాయకులను నమ్మకుండా 40 ఏళ్లుగా పార్టీ చేసిన సేవను గుర్తించి డైరెక్టర్ పదవి ఇవ్వాలని ఆయన స్టేబీ భాషలు అయినా శ్రేయోభిలాషులు కోరారు.



తాగునీటి సరఫరాపై ఎంపీడీవో సమీక్ష సమావేశం.



మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ప్రత్యేక డ్రైవ్ నిర్వహణపై ఎంపీడీవో సంకీర్త్ గ్రామ పంచాయతీ కార్యదర్శులతో మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు చేపట్టనున్న ప్రత్యేక డ్రైవ్‌ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి, మిషన్ భగీరథ బల్క్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, చేతిపంపులు, బోరుబావులు, పైప్‌లైన్ మరమ్మతులు, నీటి ఎద్దడి సమస్యలపై సమీక్షించారు. ప్రతి ఆవాసాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి తాగునీటి సమస్యలను గుర్తించాలని కార్యదర్శులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టాలని, గ్రామ సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు.ఈ సమావేశం లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు,సెక్రటరీలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

నడిగూడెం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవంనిర్వహించారు.జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ మాట్లాడుతూ దేశశీ లో తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి ఆజాద్ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అధ్యాపకులు డాక్టర్ జాన్ పాషా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కే శ్రీధర్ నాగరాజు అధ్యాపకులు కృష్ణ మహేష్ కొల్లు శ్రీనివాస్ ఈశ్వర్ డి శ్రీనివాసరావు రజిత తేజశ్రీ వీరన్న మదర్ నగేష్ ధనుంజయ్ కాటమరాజు సుజాత తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 12, 2026

కంటెంట్ మీద నమ్మకంతో "మాయలేడి" సినిమా చేశాం. థియేటర్స్ లో మీ ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో హ్యాపీగా ఎంజాయ్ చేసేలా మా మూవీ ఉంటుంది - ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే

జన తెలంగాణ సినిమా

యంగ్ టాలెంటెడ్ హీరో, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే చేస్తున్న కొత్త సినిమా "మాయలేడి". ఈ సినిమాలో రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. రాకేష్ వర్రే గతంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎవరికీ చెప్పొద్దు, పేకమేడలు వంటి కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ నిర్మించి అందరి ప్రశంసలు పొందారు. ఇప్పుడు "మాయలేడి"తో మరో ఇంట్రెస్టింగ్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాను దర్శకుడు ప్రశంకర్ రూపొందిస్తున్నారు. మధుమిత సర్కార్ హీరోయిన్ గా నటిస్తోంది. "మాయలేడి" సినిమా ఈ నెల 13న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

కో ప్రొడ్యూసర్ విజిత్ మాట్లాడుతూ - ఈ సినిమాకు ముందు చాలా స్క్రిప్ట్స్ విన్నాను. కానీ ఈ కథ వింటున్నప్పుడు ఆద్యంతం ఎంటర్ టైన్ అయ్యాను. ఇదే ఎంటర్ టైన్ మెంట్ మీరు థియేటర్ లో ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

రైటర్ బిందు మాట్లాడుతూ - కంప్లీట్ ఎంటర్ టైనర్ ఇది. ఈ సినిమా రైటింగ్ వర్క్ నేను చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ కు థ్యాంక్స్. ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ రాసేప్పుడు నన్ను నేను పోల్చుకున్నాను. మీకు మంచి వినోదాన్ని అందించే చిత్రమిది. అన్నారు.

ఆర్ట్ డైరెక్టర్ భార్గవ్ మాట్లాడుతూ - మా సినిమాను క్వాలిటీ ప్రాడక్ట్ గా తీసుకురావడంలో హీరోగా, ప్రొడ్యూసర్ గా ఎక్కడా రాజీపడలేదు రాకేష్. ఈ నెల 13న థియేటర్స్ లో మాయలేడి సినిమాను చూడండి. అన్నారు.

నటి మధురిమ మాట్లాడుతూ - నేను ఈ సినిమాలో ఇందిర అనే క్యారెక్టర్ లో నటించాను. నా క్యారెక్టర్ ను పవర్ ఫుల్ గా ఉండేలా తెరకెక్కించారు డైరెక్టర్. సురేష్ కు జోడిగా నా క్యారెక్టర్ ఉంటుంది. హీరో ఎదుర్కొనే వివిధ సందర్భాలలో ఫ్యామిలీ మెంబర్స్ గా మా స్పందన, సపోర్ట్ ఎలా ఉంటుంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. అన్నారు

నటి లావణ్య మాట్లాడుతూ - నేను, మధురిమ గారు, హీరోయిన్ ..మా ముగ్గురు క్యారెక్టర్స్ ఈ మూవీలో చాలా పవర్ ఫుల్ గా ఉంటాయి. మేము ముగ్గురం మాయలేడీలం అనుకోవచ్చు. నా భర్త క్యారెక్టర్ ను కొట్టే సీన్స్ కోసం స్పెషల్ గా స్టంట్స్ ట్రైనింగ్ తీసుకున్నా. ప్రేక్షకుల్ని టైటిల్స్ టు ఎండ్ కార్డ్ ఎంగేజ్ చేసే సినిమా ఇది. అన్నారు.

ఫైట్ మాస్టర్ అంజి మాట్లాడుతూ - ఈ సినిమాలో ఫైట్స్ కు మంచి అప్లాజ్ వస్తుందని నమ్ముతున్నాను. యాక్షన్ సీక్వెన్సులు అన్నీ డిఫరెంట్ గా డిజైన్ చేశాం. హీరో, హీరోయిన్స్ ఇద్దరూ బాగా ప్రాక్టీస్ చేసి ఈ స్టంట్స్ పర్ ఫార్మ్ చేశారు. అన్నారు.

ఎడిటర్ రవితేజ గిరిజాల మాట్లాడుతూ - మాయలేడి ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఈ నెల 13న థియేటర్స్ లో చూడండి. అన్నారు.

డీవోపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ - ఈ సినిమాకు వర్క్ చేసే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ ప్రశంకర్ గారికి, హీరో రాకేష్ కు థ్యాంక్స్. మా సినిమాలోని బ్యూటిఫుల్ విజువల్స్ మీ అందరినీ ఆకట్టుకుంటాయి. అన్నారు.

డైరెక్టర్ ప్రశంకర్ మాట్లాడుతూ - ఈ సినిమా గురించి ఎక్కువ మాట్లాడితే కథలోని ట్విస్ట్స్ రివీల్ అవుతాయి. అందుకే ట్రైలర్ లో కూడా ఇంద్రజ గారు లాంటి ఆర్టిస్టులను రివీల్ చేయలేదు. సినిమాలోని కొన్ని క్యారెక్టర్స్ ను మీకు ఇంట్రడ్యూస్ చేయలేదు. స్క్రీన్ మీదే వారి క్యారెక్టర్స్ ను ఎంజాయ్ చేయాలి. ఈ చిత్రానికి దాదాపు కొత్త టీమ్ పనిచేసినా ఎంతో ప్యాషనేట్ గా వర్క్ చేశారు. విశాల్ సాంగ్స్ కే కాదు సీన్స్ కు కూడా బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. చాలా సందర్భాల్లో సాంగ్ ఫైట్ కలిసి ఉంటాయి. డాన్స్, ఫైట్ మాస్టర్స్ కలిసి వాటిని కంపోజ్ చేశారు. రాకేష్ కెరీర్ లో ఎవరికీ చెప్పొద్దు, పేకమేడలు వంటి డిఫరెంట్ మూవీస్ చేశారు. వాటికి కమర్షియల్ హంగులు జోడిస్తే ఎలా ఉంటుందో మాయలేడి అలా ఉంటుంది. హీరోయిన్ మధుమిత క్యారెక్టర్ లో ఎన్నో వేరియేషన్స్ ఉంటాయి. అవన్నీ స్క్రీన్ ఆకట్టుకుంటాయి. ఈ కథ విన్నప్పుడు హీరోయిన్ కు ఎడ్జ్ ఉండే స్క్రిప్ట్ ఇది అయినా నేను ఈ స్క్రిప్ట్ వదులుకోను అని రాకేష్ చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా కథను నమ్మి ప్రాజెక్ట్ ముందుకు తీసుకెళు న్నారు. మీరంతా మా సినిమాతో థియేటర్స్ లో ఒక కొత్త తరహా లవ్ స్టోరీ ఉన్న ఎంటర్ టైనర్ చూడబోతున్నారు. అన్నారు.

హీరోయిన్ మధుమిత సర్కార్ మాట్లాడుతూ - ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమాలోనే పర్ ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న క్యారెక్టర్ లభించడం అదృష్టంగా భావిస్తున్నా. మాయలేడి సినిమాలో నా క్యారెక్టర్ లో వేరియేషన్స్ చూస్తారు. ఈ సినిమాలో నేను చేసిన స్టంట్స్ కూడా మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. మా మూవీ ప్రమోషనల్ కంటెంట్ కు మీరు మంచి రెస్పాన్స్ చూపించారు. ఆ రెస్పాన్స్ తో నాకు మీరు వెల్ కమ్ చెప్పినట్లు భావిస్తున్నా. ఈ నెల 13న మాయలేడి సినిమాను థియేటర్స్ లో చూడండి. బాగా ఎంటర్ టైన్ అవుతారు. అన్నారు.

డైరెక్టర్ మహేశ్ బాబు .పి. మాట్లాడుతూ - ఈ సినిమా కోసం రాకేష్, డైరెక్టర్ ప్రశంకర్ చాలా ఎఫర్ట్స్ పెడుతున్నారు. ఈ నెల 13న వారికి పెద్ద సక్సెస్ రావాలని కోరుకుంటున్నా. హీరోయిన్ బాగా పర్ ఫార్మ్ చేస్తోంది. ట్విన్స్ ను ప్రేమించిన ఓ కుర్రాడి కథ ఇది. డైరెక్టర్ ప్రశంకర్ మంచి రైటర్. నాకు 15 ఏళ్లుగా తెలుసు. ఈ సినిమాతో దర్శకుడిగా ఆయన టాలెంట్ చూడబోతున్నాం. రాకేష్ నేను తరుచూ మాట్లాడుకుంటూ ఉంటాం. ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఆయనకు ఈ సినిమా సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

డైరెక్టర్ శశికిరణ్ తిక్క మాట్లాడుతూ - రాకేష్, డైరెక్టర్ ప్రశంకర్ ఇద్దరూ నాకు మంచి మిత్రులు. రాకేష్ ను నా కుటుంబ సభ్యుడిలా భావిస్తా. నా గూఢచారి సినిమాలో రాకేష్ నటించాడు. సినిమా పట్ల చాలా ప్యాషన్ తో ఉంటాడు. అలాగే ప్రశంకర్ నేను కలిసి కొన్ని స్క్రిప్ట్స్ కు వర్క్ చేశాం. రైటర్ గా ఆయన సెన్సబిలిటీస్ నాకు తెలుసు. వీళ్లిద్దరు కలిసి చేస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీ పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. ఈ నెల 13న మీతో పాటు నేనూ థియేటర్ లో సినిమా చూస్తాను. అన్నారు.

హీరో, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే మాట్లాడుతూ - పేకమేడలు, ఎవరికి చెప్పొద్దు తర్వాత ఎలాంటి సినిమా చేయాలి అని ఆలోచనలో ఉన్నప్పుడు మాయలేడి స్క్రిప్ట్ విన్నాను. నేను ఈ సినిమా చేసేందుకు రెండు ప్రధాన కారణాల్లో ఒకటి స్క్రిప్ట్, రెండోది డైరెక్టర్ గా ప్రశంకర్ కు ఉన్న ప్యాషన్. మేము ఈ సినిమా అనుకున్నప్పుడు పెద్ద బడ్జెట్స్ ఏవీ లేవు. మధుమిత హీరోయిన్ గా, విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ డైరెక్టర్ గా మా టీమ్ లో జాయిన్ అయ్యాక..ప్రాజెక్ట్ స్పీడప్ అయ్యింది. సురేష్, సత్య, మధురిమ, లావణ్య..ఇలా టీమ్ ఫామ్ అయ్యింది. మేమంతా ఒక ఫ్యామిలీ మెంబర్స్ లా మూవీ చేశాం. కాస్టింగ్ ఇంట్రెస్టింగ్ గా ఉండాలని ప్రయత్నించాం. టెక్నీషియన్స్ ను తీసుకోవవడం లో కూడా మా విజన్ ఉంది. అది స్క్రీన్ మీద మీరే చూస్తారు. మీ అంచనాలు అందుకునేలా సినిమా ఉంటుంది. మీ అందరికీ మా సినిమా నచ్చుతుందని నమ్ముతున్నాం. ఈ నెల 13 రిలీజ్ టఫ్ డేట్ అని తెలుసు. చాలా సినిమాలు ఆ తేదీన వస్తున్నాయి. నాపై అభిమానంతో మా డిస్ట్రిబ్యూటర్స్ ఈ డేట్ ఎందుకు అని కూడా చెప్పారు. స్ట్రాంగ్ కంటెంట్ ఉంటే ఎన్ని సినిమాల మధ్యనైనా మా సినిమా ఆదరణ పొందుతుందని మేము నమ్మాం. ఆ కంటెంట్ నే నమ్ముకుని ఈ నెల 13న రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా సక్సెస్ అయితే మరికొందరు కొత్త వాళ్లతో నేను సినిమాలు చేయగలుగుతాను. మీ ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో థియేటర్స్ కు వస్తే హ్యాపీగా బయటకు వెళ్తారు. అది ప్రేక్షకులకు ఇచ్చే నా ప్రామిస్. అన్నారు.

నటీనటులు -రాకేష్ వర్రే, మధుమిత సర్కార్, తదితరులు

టెక్నీషియన్స్

మ్యూజిక్ - విశాల్ చంద్రశేఖర్
బ్యానర్ - క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్
ప్రొడ్యూసర్ - రాకేష్ వర్రే
స్క్రిప్ట్, డైరెక్షన్ - ప్రశంకర్
పీఆర్ఓ - సురేష్ (ఎస్ కె మీడియా)

మెగాస్టార్ చిరంజీవికి 'ఖైదీ'లా సుడిగాలి సుధీర్ కెరీర్‌కు 'గోట్' కెరీర్‌లో నిలిచిపోతుంది!

జన తెలంగాణ సినిమా

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం +.ూ.ూ.ు (గోట్) +తీమ్ఫ్‌వర్ ూట ూశ్రీశ్రీఅఎవం అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ సమర్పణలో ఈ చిత్రం నవంబరు 12న థియేట్రికల్ విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో మంచు మనోజ్, నిర్మాత నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ " సుడిగాలి సుధీర్‌కు నేను అభిమానిని.. ఆయన బుల్లితెర నుంచి ఎలా ఎదిగాడో అందరికి తెలుసు. సుడిగాలి సుధీర్ మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. గోట్ పెద్ద హిట్ కావాలని ఆశిస్తున్నాను' అన్నారు.

హీరోయిన్ దివ్యభారతి మాట్లాడుతూ " ఈ సినిమా కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నాను. ఈ రోజు సినిమా విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా నా కెరీర్‌లో ఎంతో ముఖ్యమైన సినిమా. ఇది కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ సినిమానే కాదు. నేడు గ్రామాల్లో జరుగుతున్న బెట్టింగ్.. గ్యాంబ్లింగ్‌ల గురించి చెప్పే సినిమా. ఈ సినిమాలో సొసైటికి మంచి మేసేజ్ ఉంది. ఈ సినిమాను ఈ రోజు ఇలా విడుద ల అవుతుంది అంటే నిర్మాత చంద్రశేఖరే కారణం. ఎన్నో కష్టాలు ఎదుర్కొని నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా ఈసినిమాను పూర్తిచేశాడు. ఈ సినిమాతో నాకు పర్సనల్‌గా ఎంతో ఎమోషనల్ అనుబంధం ఉంది. ఈ సినిమా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను.

దర్శకుడు వేదవ్యాస్ మాట్లాడుతూ " ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల భారతదేశంలో ఎన్నో లక్షల మంది ఎఫెక్ట్ అవుతున్నారు. దాదాపు 20 కోట్ల మంది నష్టపోయారు. మా ఊరిలో ఎవరూ బెట్టింగ్ ఆడకూడదు అనే ఊరిలో జరిగే కథ ఇది. ఆ గ్రామం కోసం జరిగే ఫైట్ ఏమిటి అనేది ఈ కథ. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుందని.. బ్లాక్‌బస్టర్ అవుతుందని అనుకుంటున్నారు. చెప్పాలనుకున్న ఈ గొప్ప విషయాన్ని హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ ఎమోషన్‌తో చెప్పాను' అన్నారు.

నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ " ఈ మూవీకి ఎంత్ విల్‌పవర్‌తో ఓ కామన్‌మ్యాన్‌లా పూర్తిచేశాను. ఈ సినిమా ఎన్ని కష్టాలను ఎదుర్కొన్న ఓ మంచి క్వాలిటి సినిమా చేశానన్న గర్వంగా చెప్పగలను చిరంజీవి గారికి ఖైదిలా సుడిగాలి సుధీర్‌కు గోట్ ఉంటుంది. దివ్యభారతి పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం ఎంతో సహకరించింది. ఆమెకు హీరోయిన్‌గా ఇది మంచి డెబ్యూ. ఈ సినిమాకు మణిశర్మ సంగీతం మరో లెవల్‌కు తీసుకెళ్లింది. కమర్షియల్ ఫార్మాట్‌లో చెప్పిన సందేశాత్మక చిత్రమిది. తప్పకుండా ప్రేక్షకులు మా కష్టానికి తగిన ప్రతిఫలం విజయం రూపంలో ఇస్తారని నమ్ముతున్నాను' అన్నారు.

మంచు మనోజ్ మాట్లాడుతూ " ఈ రోజు గోట్ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇండస్ట్రీలో హీరోగా నిలదొక్కుకోవాలంటే అంతా ఆషామాషి కాదు. ఈ సినిమా సుధీర్‌తో పాటు అందరికి మంచి విజయం అందించాలి కోరుకుంటున్నాను' అన్నారు.

హీరో సుడిగాలి సుధీర్ మాట్లాడుతూ " చాలా ఒడిదుడుకులు. అడ్డంకులు దాటుకుని సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈసినిమా కోసం అందరం చాలా కష్టపడి పనిచేశాం. ఈ ఫంక్షన్‌కు మనోజ్ గారు రావడం ఎంతో ఆనందంగా ఉంది. చంద్రశేఖర్ రెడ్డి గారు ఈసినిమాను ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. ఈ సినిమా చూడండి. నచ్చితే పది మందికి చెప్పండి. తప్పకుండా అందరూ ఈ సినిమాను థియేటర్‌లో ఎంజాయ్ చేయాలి' అని కోరుకుంటున్నాను అన్నారు.

రాజ్ తరుణ్ "టార్టాయిస్" సినిమా నుంచి 'రంగు రంగు రంగు పిల్లరో..' లిరికల్ సాంగ్ రిలీజ్

జన తెలంగాణ సినిమా

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "టార్టాయిస్". ఈ చిత్రంలో అమృత చౌదరి, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "టార్టాయిస్" సినిమాను ఎస్ కే గోల్డెన్ ఆర్ట్స్, ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎన్ వీ ఎల్ క్రియేషన్స్ బ్యానర్స్ పై విజయ్ చౌదరి, శశిధర్ నల్ల, రామిశెట్టి రాంబాబు నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సస్పెన్స్, డ్రామా కలిసిన ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రిత్విక్ కుమార్ రూపొందిస్తున్నారు. మానస కుమార్ కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్న "టార్టాయిస్" సినిమా బ్లాక్ బస్టర్ మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేసింది. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'నీ పరిచయం..' సాంగ్ మ్యూజిక్ లవర్స్ నుంచి హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ రోజు "టార్టాయిస్" సినిమా నుంచి 'రంగు రంగు పిల్లరో..' లిరికల్ సాంగ్ ను మేకర్స్ రిలీజ్ చేశారు.

'రంగు రంగు రంగు పిల్లరో..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ ఎనర్జిటిక్ ట్యూన్ తో కంపోజ్ చేయగా, ప్రముఖ జానపద గాయకుడు, కవి పెంచల్ దాస్ లిరిక్స్ రాసి పాడారు. 'రంగు రంగు రంగు పిల్లరో..' పాట ఎలా ఉందో చూస్తే - 'మేడలోన పిల్లవో హో హో, మేడివారి పల్లెలో హో హో, మేడలోన పిల్లవో హో హో మనసు కరగాదెందుకో, చేతికి కెంపుల గాజులు అరువు తెమ్మన్నాది, ముక్కులోకి ముక్కెరొకటి అడిగి తీసుకున్నాది, చెవుల్లోకి జోడు కమ్మలు అవుసులు నాకన్నాది, ఘల్లుఘల్లు కాలి గజ్జెలు గమనించమన్నాది, మాపటికి రమ్మంటే మాయమాటలు చెప్పుతాది, మాపటికి రమ్మంటే మాయమాటలు చెప్పుతాది, రంగు రంగు రంగు పిల్లరో ఈ వగలాడి, చెంగునెగిరే జింకపిల్లరో..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. ఈ పాటలో మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్, సింగర్, లిరిసిస్ట్ పెంచల్ దాస్ పర్ ఫార్మ్ చేయడం విశేషం.

నటీనటులు - రాజ్ తరుణ్, అమృత చౌదరి, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ, షిజు ఏఆర్, రవి కాలె, మొయిన్, తదితరులు

టెక్నీషియన్స్
యాక్షన్ - బెమనొల శ్రీకాంత్
కొరియోగ్రఫీ - రిత్విక్ కుమార్,రాజ్ కృష్ణ, వెంకట్ కాపు
ఆర్ట్ డైరెక్టర్ - దేవర మధుకర్
ఎడిటర్ - గుళ్లపల్లి మాధవ్ కుమార్
డీవోపీ - శబరి విక్నేష్
మ్యూజిక్ - అనూప్ రూబెన్స్
కో ప్రొడ్యూసర్స్ - మానస కుమార్
ప్రొడ్యూసర్స్ - విజయ్ చౌదరి, శశిధర్ నల్ల, రామిశెట్టి రాంబాబు
స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, డైరెక్షన్ - రిత్విక్ కుమార్
మార్కెటింగ్ : వంశీ కృష్ణ (సినీ డిజిటల్)
పీఆర్ఓ - గాండ్ల శ్రీనివాస్ (జి. ఎస్. మీడియా)

సౌత్ ఇండియాలో 'రామాయణ' రికార్డు..

సౌత్ ఇండియా సినిమాలు నార్త్‌లోనూ సంచలనం సృష్టించడం కొత్తేం కాదు. బాహుబలి, పుష్ప, కేజీఎఫ్ లాంటి చిత్రాలు హిందీ వెర్షన్‌లోనూ విడుదలై అక్కడా ఘన విజయం సాధించాయి. అయితే బాలీవుడ్‌లో తెరకెక్కిన సినిమాలు మాత్రం ఇప్పటివరకూ సౌత్‌లో ఆ స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయాయనే చెప్పాలి. కానీ 'రామాయణ' (ఝఝఝఝఝ) ఆ విషయంలో కొత్త రికార్డును సృష్టించింది.

ప్రపంచవ్యాప్తంగా వసూళ్లు కురిపిస్తున్న ఈ చిత్రం సౌత్ ఇండియాలోనూ అదరగొడుతోంది. రణ్‌బీర్ కపూర్, యశ్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన 'రామాయణ' దక్షిణాది భాషల వెర్షన్లతో రూ.104.45 కోట్లు సాధించింది. ఈ సినిమాకు తెలుగులో రూ.33 కోట్లు, కన్నడలో రూ.41.2 కోట్లు, మలయాళంలో రూ.12.9 కోట్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దీంతో సౌత్‌లో రూ.100 కోట్ల మార్కు అందుకున్న తొలి బాలీవుడ్ చిత్రంగా నిలవడం విశేషం. దీని తరువాతి స్థానాల్లో వార్ 2 (రూ.58.96 కోట్లు), జవాన్ (రూ.57.94 కోట్లు), యానిమల్ (రూ.50.89 కోట్లు) ఉన్నాయి. 'రామాయణ' హవా ఇప్పుడే ఆగదని, సౌత్‌లో రూ.150 కోట్లు సాధించడం ఖాయమని విశ్లేషకులు చెబుతున్నారు.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775